నవతెలంగాణ

వరంగల్

1

ఆదివారం | మార్చి 03, 2024 | www.navatelangana.com

భూసేకరణ పనులు వేగవంతంగా చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ,ఇరిగేషన్, రైల్వే, జాతీయ రహ దారి అధికారులతో భూసేకరణ పనుల పురోగ తిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్ట ర్ మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే అభివద్ధి పనులు ఎస్ హెచ్ 163 వరంగల్ నుండి ఖమ్మం, అలాగే కాజీపేట్ నుండి విజయవాడ మధ్యన థర్డ్ లైన్ నిర్మాణానికి భూసేకరణ పనుల్లో వేగం పెంచా లన్నారు.లాండ్ ఆక్విజేషన్ పెండింగ్ పనులన్నీ త్వరితగతిన పూర్తి కావాలని, పురోగతిపై వారం లోగా సమీక్షించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా



అదనపు కలెక్టర్ సంధ్యారాణి, నర్సం పేట ఆర్డీవో కష్ణావేణి,కుడా ప్రాజెక్ట్ అధికారి అజిత్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ లు సాల్మన్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



మహిళల ప్రగతిపైనే దేశ ప్రగతి

మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-ఎస్టీవోస్ కాలనీ

మహిళల ప్రగతిపైనే దేశ ప్రతి ఆధారపడి ఉందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రికొండా సురేఖ అన్నారు. మహిళల ప్రగతి పైనే ఈ దేశ ప్రగతి ఆధారపడి ఉందని అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఎలక్ట్రిసిటి వుమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మింట్ కాంపౌండ్ ప్రాంతంలోని టిఎస్ ఎస్ పిడిసిఎల్ కార్పోరేట్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. వేదిక ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి విద్యుత్ శాఖ మహిళా ఉద్యోగులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రికేక్ కట్ చేసి, మహిళా ఉద్యోగులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి గ్రూప్ ఫోటో, సెల్ఫీలు దిగారు. రానున్న (మార్చి 8న) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా ఉద్యోగులనుద్దేశించి మంత్రి ప్రసంగించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో యుపిఎ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చట్టసభల్లోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ మహిళా సాధికారతకు నిజమైన అర్థాన్ని ఆచరణలో చూపిస్తామని మంత్రి స్పష్టం చేశారు. తన కోరికను మన్నించి తనకు ఘనంగా స్వాగతం పలికేందుకు వెచ్చించాలనుకున్న డబ్బును సామాజిక సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తున్నందుకుగాను ఎలక్ట్రిసిటి వుమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.



విద్యతోనే సమాజంలో గౌరవం

సైకాలజిస్ట్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్

నవతెలంగాణ-కాశిబుగ్గ

విద్యతోనే సమాజంలో గౌరవం, ముందడుగు సాధ్యమవుతుందని సైకాలజిస్ట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. శనివారం కాశిబుగ్గలోని నరేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గుడిబడి)లో ప్రధానోపాధ్యాయుడు శ్రావణ్ కుమార్ అధ్యక్షతన ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భారతి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో జరిగిన ప్రేరణ కార్యక్రమానికి డాక్టర్ పరికిపండ్ల అశోక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మనిషి శక్తివంతమైన ఆలోచనలు నమ్మకాలు అలవాట్లు ప్రవర్తనలతో సామాన్యుడు కూడా శక్తివంతంగా మారవచ్చునన్నారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత ప్రేరణ సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల లక్ష్యాలు ఏర్పాటు, చదువుకునే పద్ధతులు జ్ఞాపకశక్తి మెలకువలు ఒత్తిడి అధిగమించే మార్గాలను విద్యార్థులకు వివరించారు. తాత్కాలికమైన సమస్యల వల్ల శాశ్వతమైన జీవితానికి చమరంకం పాడవద్దని విద్యార్థులను కోరారు. ఈకార్యక్రమంలో భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ఆడెపు రాజేంద్ర ప్రసాద్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, పాఠశాల ఉపాధ్యాయులు అజయ్ బాబు, యాకూబ్ పాషా, సంపత్, సౌకతలి, శ్రీవాణి, సునీత దేవి, సరోజినీ దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి

బల్దియా మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధిలో గల ఆలయాల్లో కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విస్తత ఏర్పాటు చేయాలని నగర మేయర్ గుండు సుధా రాణి అధికారులను ఆదేశించారు.ఈ నెల 8న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్ల పై శనివారం ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన్ని పుర స్కరించుకుని గ్రేటర్ పరిధిలోని సుమారు 70 ఆల యాల్లో విద్యుద్దీకరణ చేయాలని అన్నారు. ఆలయాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని, భక్తులకు మంచి నీటి వసతి కల్పించాలని, వీటితో పాటుగా శానిటే షన్ పక్కాగా జరగాలని, ఆలయాల ప్రాంతం లో గల అప్రోచ్ రోడ్లు సరిగా ఉన్నాయో లేదో క్షేత్ర స్థాయి లో పరిశీలించి మరమత్తులు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావే శం లో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎస్ ఈ లు కష్ణ రావు, ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డా. రాజేష్, ఈ ఈ సంజయ్, డి ఈ లు రవి కుమార్, సంతోష్ బాబు, దయానంద్, సారంగం, ఏ ఈ నరేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ నిలిపి వేత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని పర్వతగిరి,రావూరు, చౌటపల్లి ఫీడర్ల పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు నేడు ఉదయము 9-00 గంటల నుండి 11-30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పర్వతగిరి ఏడీఈ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

వరంగల్ పార్లమెంటులో..

కాంగ్రెస్‌లో తీవ్ర పోటీ



- రంగంలోకి కొత్త అభ్యర్థులు.. - ఆసక్తిగా మారిన సమీకరణలు

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం (ఎస్సీ) కాంగ్రెస్ టికెట్ కోసం భారీ జాబితా సిద్ధమైంది. 42మంది అభ్యర్తులు కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే టీపీసీసీ పలువురు నేతలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి ఈ జాబితా నుండి వారిని తొలగించింది. నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. గతం నుండి పార్టీలో వున్న వారు కొందరైతే, ఇటీవల శాసనసభ ఎన్నికల్లో పార్టీ టికెట్ లభించని నేతలు సైతం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇదిలావుంటే పలువురు ఉన్నత ఉద్యోగాల్లో వున్న వారు సైతం కాంగ్రెస్ పార్టీ టికెట్‌నాశించడం గమనార్హం. దీంతో అభ్యర్థుల మధ్య తీవ్ర పోరు నెలకొంది. మరికొద్దిరోజుల్లో ఎఐసిసి నేతలతో సంప్రదింపులు జరిపి జాబితాను విడుదల చేస్తారని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది.వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ కోసం నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఒకవైపు ముందు నుండి పార్టీలో వున్న నేతలు కొందరైతే, మరికొందరు ఉద్యోగస్తులు, ఇంకొందరు ఇటీవల పార్టీలో చేరిన నేతలు సైతం కాంగ్రెస్ టికెట్‌నాశిస్తు హైద్రాబాద్ మొదలు న్యూఢిల్లీ వరకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి, ఎఐసిసి నేతలను వరుసగా కలుస్తూ దరఖాస్తులను సమర్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్‌నాశిస్తున్న వారిలో దొమ్మాటి సాంబయ్య, సింగాపురం ఇందిరా, నమిండ్ల శ్రీనివాస్, డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్, డాక్టర్ బొల్లెపల్లి క్రిష్ణ, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తదితరులున్నారు.

ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన జన్ను పరంజ్యోతి సైతం శాసనసభ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌నాశించారు. అది దక్కకపోవడంతో ఇప్పుడు వరంగల్ పార్లమెంటు టికెట్‌నాశిస్తున్నారు. డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్, డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ సైతం బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన వారే కావడం గమనార్హం. ఇందులో ప్రధానంగా దొమ్మాటి సాంబయ్య శాసనసభ ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్ నుండి టికెట్‌నాశించి భంగపడ్డారు. ఇక్కడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సింగాపురం ఇందిరాకు టికెట్ ఇవ్వగా, ఆమె ఓటమి చవిచూసింది. శాసనసభ ఎన్నికల్లో నాకు ఛాన్స్ ఇవ్వలేదని, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ నాకివ్వాల్సిందేనని 'దొమ్మాటి' పట్టుపడుతున్నట్లు సమాచారం. నమిండ్ల శ్రీనివాస్ వర్ధన్నపేట టికెట నాశించి భంగపడ్డారు. ఇదిలావుంటే పార్టీ టికెట్ రేసులో ముందంజలో వున్న మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్యకు తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ పదవిని ఇవ్వడంతో ఈ పోటీ నుండి తప్పించినట్టయ్యింది. ఇప్పుడు తాజాగా దొమ్మాటి సాంబయ్య, సింగాపురం ఇందిరా, నమిండ్ల శ్రీనివాస్‌లతోపాటు పలువురు కొత్త అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. దొమ్మాటి సాంబయ్య సీఎం రేవంత్‌రెడ్డిని నమ్ముకొని ప్రయత్ని స్తున్నారు. సింగాపురం ఇందిరా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నమిండ్ల శ్రీనివాస్ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను నమ్ముకొని పార్టీ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

ఉన్నత ఉద్యోగులు సైతం..

వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ టికెట్‌ను పలువురు ఉన్నత ఉద్యోగులు సైతం ఆశిస్తున్నారు. అడిషనల్ ఎస్పీ స్థాయిలో వున్న పుల్లా శోభన్‌కుమార్ పార్టీ టికెట్‌నాశిస్తున్నారు. ఈ మేరకు టిపిసిసి నేతలతోపాటు ఎఐసిసి నేతలను కలిసి పార్టీ అభ్యర్థిత్వం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. శోభన్ స్వగ్రామం కమలాపురం మండలం ఉప్పల్ గ్రామం కాగా ఈ మండలం ప్రస్తుతం హన్మకొండ జిల్లాలో భాగం.

ఈ మండలం ప్రస్తుతం కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో వుంది. శోభన్ చాలా కాలంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఎస్సై స్థాయి నుండి అడిషనల్ ఎస్పీ స్థాయికి ఎదిగారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో నాయకులతో సత్సంబంధా లున్నాయి. టిఎస్ జెన్‌కోలో ఎడిఇగా పనిచేస్తున్న పరికి సదానందం సైతం కాంగ్రెస్ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగుల సంఘం నాయకుడిగా పేరున్న పరికి సదానందం వరంగల్ మండలం పైడిపల్లి గ్రామస్తులు. ఉద్యోగరీత్యా హైద్రాబాద్‌లో వుంటున్నారు. తాజాగా ఉద్యోగ సంఘం నేతగా వున్న గుర్తింపుతో వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు.

కొత్త అభ్యర్థులు తెరపైకి..?

ఇప్పటి వరకు తెలిసిన వారే కాకుండా పలువురు బహిర్గతం కాని కొత్త అభ్యర్థులు సైతం కాంగ్రెస్ టికెట్‌నాశిస్తున్నట్లు తెలుస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి, ఎఐసిసి నేతలు ఆయా నియోజక వర్గాల్లో పార్టీల బలాబలాలు, కుల సమీకరణలు, అభ్యర్థుల నేపథ్యాన్ని దృష్టిలో వుంచుకొని పార్టీ అభ్యర్థులను ఖరారు చేసే అవకాశముంది. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యత లభించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ కనిపిస్తుంది. ఈ పార్లమెంటు నియోజకవర్గంలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేవలం స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం మాత్రమే బిఆర్ఎస్ గెలిచింది. మిగిలిన వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, పాలకుర్తి, పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాలను కాంగ్రెస్ గెలుచుకుంది. దీంతో పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలుపు సునాయసమేనని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

నవతెలంగాణ-నర్సంపేట

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) బీఏ, బీకామ్, బీఎస్‌సీ(లైఫ్ సైన్సెస్), బీఎస్‌సీ(ఫిజికల్ సైన్సెస్) మొదటి సెమిస్టర్ ఫలితాలను కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి విడుదల చేశారు. శనివారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మల్లారెడ్డి మాట్లాడుతూ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించినందుకు ప్రిన్సిపల్, అధ్యాపకులను అభినందించారు. బీఎస్‌సీ (ఫిజికల్ సైన్సెస్)లో 81 శాతం, బీఎస్‌సీ(లైఫ్ సైన్సెస్‌లో 79 వాతం, బీఏలో 50 శాతం, బీకామ్‌లో 52 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ మల్లం నవీన్ తెలిపారు. కళాశాలను అటామస్‌గా గుర్తించి సమర్థవంతంగా బోధనలు, పరీక్షలు నిర్వహించేలా సహకరించిన విద్యా శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, కళాశాల విద్య కమిషనర్ బుర్ర వెంకటేశం, జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్, జీ.యాదగిరి, అకడామిక్ గైడెన్స్ ఆఫీసర్ పీ.బాల భాస్కర్ కాకతీయ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ తాటికొండ రమేష్, నియంత్రణాధికారి నర్సింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి



తిరమల దేవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కోర్డినేటర్ ఏ.శ్రీనాథ్, పరీక్షల నియంత్రణాధికారి ఐ.శివనాగ శ్రీను, తోట రమేష్, బీ.విష్ణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన ప్రభుత్వ ధ్యేయం

యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్

జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ గౌడ్

నవతెలంగాణ-పర్వతగిరి

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా కల్పించి ఆదుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్,జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ గౌడ్ అన్నారు.మండల కేంద్రం లో శనివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ పై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన ధ్యేయంగా ముందుకు వెళుతూ 75 రోజుల్లో మెగా డీఎస్సీని 11062 ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. గడిచిన టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు గొర్రెలు,బర్రెలు ఇచ్చి యువతను అవమానపరచడమే కాకుండా ఏడు సంవత్సరాల నుండి ఒక ఉద్యోగం నోటిఫికేషన్ కూడా వెయ్యకపోవడం ఎంతో దుర్మార్గమని అన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నీరటి ప్రశాంత్, వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పంతంగి దేవేందర్, పిట్టల లోకేష్, గొడుగు వినయ్, రాము, పద్వి, స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, సీనియర్ నాయకులు రంగు వెంకన్న, కత్తుల ఐలయ్య పాల్గొన్నారు.

మురుగు నీరు నిల్వపై జనం ఆగ్రహం..

జేసీబీతో కాల్వ తవ్వకాలు చేసి మళ్లింపు చర్యలు

నవతెలంగాణ-నర్సంపేట

రోడ్డుపై మురుగు నీరు నిల్వపై జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని నెక్కొండ రోడ్ లో వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి దుష్యంత్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్ది రోజులుగా రోడ్డు పై మురుగు నీరు నిల్వగా మారి దుర్గంధం రేకెత్తిస్తుండడంపై దష్టికి తీసుకెళ్లినా పట్టింపు లేకుండా పోయిందని మండిపడ్డారు. ఈ నిరసనపై సమాచారం తెల్సుకున్న మున్సిపల్ చైర్పర్సన్ గుంటి రజనీకిషన్ స్పందించారు. కమిషనర్ శ్రీనివాస్ దష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అక్కడకు చేరుకొన్న కమిషనర్ శ్రీనివాస్ నిరసనకారులకు నచ్చజెప్పి మురుగు నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. జేసీబీ యంత్రంతో కాల్వ తవ్వకాలు చేపట్టి మురుగు నీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టారు. త్వరలో శాశ్వత




పరిష్కారానికి డ్రైనేజీ కాల్వ నిర్మాణం చేపడుతామని చైర్పర్సన్ చెప్పారు.ఈ సందర్భంగా ఏఈ శాంతి స్వరూప్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.



శ్రీపాదరావు జయంతి వేడుకలు

నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు చిత్రపటానికి వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంథని ఎమ్మెల్యేగా, శాసనసభ స్పీకర్‌గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభి వద్ధి కోసం, కోల్ బెల్ట్ పారిశ్రామిక ప్రాంతంలో ఘననీయమైన అభివద్ధి చేశారని ఆయన సేవలను స్మరించుకొన్నారు. ఈ కార్యక్రమం లో కలెక్టరేట్ ఏ. ఓ శ్రీకాంత్, ఎలక్షన్ సూపరిండెంట్ విశ్వ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మన అగ్రిటెక్‌లో అగ్రికల్చర్ మెగా ఎక్స్పో

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లోని మన అగ్రిటెక్ సంస్థ ఎండీ పాశికంటి రమేష్ ఆధ్వర్యంలో శనివారం స్మార్ట్ అగ్రికల్చర్ మెగా ఎక్స్పో నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏను మాముల వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి క్యారం సంగయ్య మాట్లా డుతూ భారత దేశ వ్యవసాయ ఆధా రిత దేశమని, ఉమ్మడి వరంగల్ జిల్లా అన్ని పంటలకు నిలయ మన్నారు. రైతులు మారు తున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో నూతన పరికరాలు ఉపయోగించడం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందవచ్చునన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు అనేక సంక్షేమ పథకాలు, రాయితీలు కల్పిస్తూ వ్యవ సాయ రంగాన్ని ప్రోత్సహి స్తుందన్నారు. ఆధునిక వ్యవ సాయం గురించి రైతులకు అవగాహన కల్పించడం కోసం స్మార్ట్ అగ్రికల్చర్ మెగా ఎక్స్పో కార్యక్రమం నిర్వహించిన మన అగ్రిటెక్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కార్య క్రమంలో వివిధ వ్యవసాయ పరికరాల ఉత్ప త్తుల ప్రతినిధులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE :: AT HANUMAKONDA
O.S.NO.44 OF 2024

Between:
Patibanda Anuradha & Another ......Plaintiffs
And
To whom-so-ever it may concern & Another .... Defendants

To
Whom-so-ever it may concern

NOTICE

Please take notice that the above named Plaintiffs filed the above suit, for declaration, declaring them as they are the legal heirs and legal representatives of deceased Sri Patibanda Sri Ramchander Rao and the suit is posted on **28-03-2024** for appearance. Therefore if anybody has objection, they can appear before the Hon'ble Court on **28-03-2024 at 10:30 a.m.**, before the above said court in person or through Advocate failing which the matter will be decided exparte.

(By Order of the Court)
Hanamkonda
Dt:-02-03-2024

P. MURALIDHAR
Advocate-Hanamkonda

వరంగల్ అభివద్ధిని బీజేపీ, బీఆర్ఎస్ విస్మరించాయి

బిజెపి, బిఆర్ఎస్ గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ, కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివద్ధి

ఏఐసిసి అధికార ప్రతినిధి, తెలంగాణా పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి సుజాత పాల్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వరంగల్ అభివద్ధిని బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు గత పది సంవత్సరాలుగా విస్మరించాయని ఏ.ఐ.సి.సి అధికార ప్రతినిధి, తెలంగాణా పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి సుజాత పాల్ అన్నారు. శనివారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో విమర్శిస్తున్నట్లు నటిస్తున్నప్పటికీ ఢిల్లీలో తీసుకునే ప్రతి నిర్ణయానికి మద్దతిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ బిజెపి రెండు ఒకే తాను ముక్కలు ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ అనే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాలలో ఏ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల అభివద్ధి కోసం నిధులు కేటాయించాము కానీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేరే పార్టీలు అధికారంలో ఉంటే అభివద్ధికి నిధులు కేటాయించకుండా ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యం బతకాలన్న పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్న కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో నల్ల చట్టాలు ప్రవేశపెట్టినప్పుడు కెసిఆర్ ఎందుకు నోరు విప్పలేదు అని ప్రశ్నించారు. వరంగల్ జిల్లా



కాంగ్రెస్ పార్టీకి అడ్డా అలాంటి జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా ఓట్లు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఓబిసి డిపార్టుమెంటు నేషనల్ కో-ఆర్డి నేటర్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి కత్తి వెంకటస్వామి, కార్పొరేటర్ తోట వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెరమండ్ల రామకష్ణ, పరంజ్యోతి, బంక సంపత్, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వేయి స్తంభాల ఆలయంలో...

మహాశివరాత్రి పోస్టర్ ఆవిష్కరణ

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండలోని చారిత్మాకమైన రుద్రేశ్వర వెయ్యి స్తంభాల దేవాలయంలో ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాల పోస్టర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో చారిత్రాత్మకమైన వేయి స్తంభాల దేవాలయంలోని రుద్రేశ్వర స్వామికి మహాశివరాత్రి రోజున భక్తులు దర్శించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం తరపున చేస్తామని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ మాట్లాడుతూ మహాశివరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహిస్తామని తెలిపారు. మహాశివరాత్రి రోజు శివ కళ్యాణం, లింగోద్భావ కాలంన మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, శ్రీ రుద్రేశ్వరి రుద్రేశ్వర స్వామి వారి కళ్యాణం కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు భక్తులు స్వామివారిని దర్శించుకుని ఎలా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ మహా పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ఆవరణంలో సంస్కతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శివరాత్రి రోజున శివుని దర్శనం చేసుకొని శివుని అనుగ్రహానికి పాత్రులు కావాలని భక్తులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి, సిఐ సతీష్, కార్పొరేటర్ తోట వెంకన్న, ఆలయ ఈవో వెంకన్న, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని పార్టీలు ఎంపీ టిక్కెట్ మాదిగలకు ఇవ్వాలి

ఎమ్మెస్సీ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగ

నవతెలంగాణ - హన్మకొండ



రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు టికెట్ కేటాయించాలని ఎంఎస్సీ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెస్సీ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ త్వరలో జరుగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్టీలు మాదిగలకు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గంలో అత్యధికంగా ఉండే జనాభా మాదిగలు కనుక ప్రతి పార్టీ నుండి మాదిగలకు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కనీసం రెండు స్థానాలు మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో మాదిగలను మోసం చేసిందని అన్నారు , కాంగ్రెస్ పార్టీ మాదిగల ప్రాధాన్యం తగ్గిస్తుందని ప్రతి మాదిగ బిడ్డ దాన్ని గమనిస్తూనే ఉన్నారనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సీ జాతీయ నాయకులు,వేల్పుల సూరన్న కాపు ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ ,ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్ మాదిగ , శివ మాదిగ ,రాజరపు కిరణ్ మాదిగ ,మైనం పున్నం చందర్ ,మైనం దిలీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.



ఏకశిల హై స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే సాంప్రదాయ పండుగలు పండుగలకు సంబంధించి మనం చేసే పిండివంటలు, నైవేద్యాలు ఆహారపదార్థాలకు ఒక ప్రత్యేకతతో పాటు మంచి ఆరోగ్యం కూడా దాగి ఉంది. ఆ ప్రత్యేకతలను చిన్నారులకు తెలియజేయాలనే ఉద్దేశంతో కె.యు.సి రోడ్, హన్మకొండ నందు గల ఏకశిల హైస్కూలో ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ పండుగలకు సంబంధించిన ఆహారపదార్థాలు, రకరకాల పిండి వంటలు తమ తల్లిదండ్రుల సహకారంతో తయారుచేసుకొని తీసుకురావడం జరిగింది. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు తమ ఆహారపదార్థాలను ఒకరితో ఒకరు పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరీ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, రోజు రోజుకి మారుతున్న మనిషి జీవన విధానంలో ఆహారపు అలవాట్లలో కూడా చాలా మార్పులు వచ్చాయని, మన సాంప్రదాయ వంటలలో అనేక రహస్యాలు దాగున్నాయని, అందుకనే పూర్వం మన పెద్దవారు ఎంత వయస్సు వచ్చిన ఆరోగ్యంగా ఉండేవారని అన్నారు. కావున బయట లభించే జంకు ఫుడ్ ను కాకుండా ఇంట్లో చేసే ఆరోగ్యానికి మేలు చేసే ఆహారపదార్థాలను మాత్రమే తీసుకోవాలని పిల్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి ఉపాద్యాయని ఉపాద్యాయులు స్వప్న, స్వాతి, కల్పన, సుమలత, జ్యోతి, మమత, వేణుగోపాల స్వామి పాల్గొన్నారు.

ఘనంగా దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

పరకాల :కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పరకాల మాజీ పిఎ సిఎస్ చైర్మన్ కటుకూరి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రమౌళి ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన శ్రేయోభిలాషులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు బుర్ర దేవేందర్ గౌడ్, మచ్చ సుమన్, పరమేశ్వర్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారులుగా ఎంపిడివో, ఎంపీఓ

ఆత్మకూరు : మండలంలోని నీరుకుళ్ళ గ్రామ ప్రత్యేక అధికారి గా మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డి, పెంచికలపేట ప్రత్యేక అధికారి గా మండల పరిషత్ అభివద్ధి అధికారి ఎం శ్రీనివాస్ రెడ్డి లను నియమిస్తూ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్ర వారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలం లో ధరణి, ఎన్నికలకు సంబంధించిన పనుల కారణంగా ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న తహశీల్దార్ ను తప్పించి ఎంపిఓ, ఎంపిడిఓ స్పెషల్ ఆఫీసర్ లను నియమించారు.

తూతూ మంత్రంగా జరిగినసభ

మండల సభలతో పరిష్కారం కానీ ప్రజా సమస్యలు

అధికారుల పనితీరు పై నిలదీసిన ప్రజా ప్రతినిధులు,

పర్వతగిరి : మండలంలోని ఆయా గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతీ మూడు నెలలకు ఒకసారి అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి మండల సభలు ఏర్పాటు చేస్తుంది. అయితే ఈ మండల సభలు ఎందుకు పనికిరాకుండా పోయాయి.పాత చింతకాయ పచ్చడి లాగా అదే సమస్యలు మళ్లీ ఉత్పన్నమవుతున్నాయి.సమస్యలు మాత్రం పరిష్కారం కాక అలాగే మళ్ళీ వచ్చే సమావేశం నాటికి ఎదురుచూస్తున్నాయి. మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ కమల అధ్యక్షత నిర్వహించారు.ఈ సభలో ముందుగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తమ పనితీరును నివేదికల రూపం లో చదివి వినిపిస్తున్న క్రమం లో మండలం లోని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు అధికారుల పనితీరు పై నిలదీశారు.గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కాకపోవడమే కాకుండా ఇంకా పెరుగుతున్నాయే తప్పా ఎలాంటి ఫలితం లేదని సభలోనే బహిరంగంగా విమర్శించారు.కొన్ని సమస్యలు



సంవత్సరాల తరబడి పేరుకుపోయిన ఏ మాత్రం అధికారులు పట్టించు కోవడం లేదని ఆయా గ్రామాల ఎంపిటిసి లు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో అధికారులు పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని వారు ఘాటుగానే విమర్శించారు. అనంతరం ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్ ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో స్పెషల్ ఆఫీసర్ లు ప్రత్యేక దష్టి సారించి అభివద్ధికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు,జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్,సొసైటీ చైర్మన్ లు గొర్రె దేవేందర్, మోటపోతుల మనోజ్ గౌడ్, ఎంపీడీవో శంకర్ నాయక్, తహసిల్దార్ టి.వెంకటస్వామి అతిథులుగా హాజరయ్యారు.



మన అగ్రిటెక్‌లో అగ్రికల్చర్ మెగా ఎక్స్పో

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లోని మన అగ్రిటెక్ సంస్థ ఎండీ పాశికంటి రమేష్ ఆధ్వర్యంలో శనివారం స్మార్ట్ అగ్రికల్చర్ మెగా ఎక్స్పో నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏను మాముల వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి క్యారం సంగయ్య మాట్లా డుతూ భారత దేశ వ్యవసాయ ఆధా రిత దేశమని, ఉమ్మడి వరంగల్ జిల్లా అన్ని పంటలకు నిలయ మన్నారు. రైతులు మారు తున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో నూతన పరికరాలు ఉపయోగించడం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందవచ్చునన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు అనేక సంక్షేమ పథకాలు, రాయితీలు కల్పిస్తూ వ్యవ సాయ రంగాన్ని ప్రోత్సహి స్తుందన్నారు. ఆధునిక వ్యవ సాయం గురించి రైతులకు అవగాహన కల్పించడం కోసం స్మార్ట్ అగ్రికల్చర్ మెగా ఎక్స్పో కార్యక్రమం నిర్వహించిన మన అగ్రిటెక్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కార్య క్రమంలో వివిధ వ్యవసాయ పరికరాల ఉత్ప త్తుల ప్రతినిధులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

మార్చి 16వ తేదీ జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు కె.రాధాదేవి, యం.కష్ణమూర్తి శనివారం నిర్వహించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థలు మార్చి 16వ తేదీ శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టులలో మరియు నర్సంపేట, పర్కాల మండల కోర్టులలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశరని తెలిపారు. కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ మరియు కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ-ఛాలన్ కేసులు మరియు ప్రీ- లిటిగేషన్ కేసులు మరియు ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలియజేశారు. జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకు గాను ఇప్పటికే పోలీసు అధికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ, ఎక్సైజ్ శాఖ అధికారులతో, ఇన్సూరెన్స్ అధికారులతోనూ, న్యాయవాదుల తోనూ, బ్యాంకు మరియు చిట్ ఫండ్ మేనేజర్లతో వేరు వేరు సమావేశాలు నిర్వహించి, అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాం అని తెలిపారు. ఇప్పటివరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 410 పెండింగ్ కేసులను పరిష్కరించుటకు



సిద్ధముగా ఉన్నామని తెలియజేశారు. వీటిలో ఇప్పటివరకు 410 కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను మార్చి రెండవ తేదీ నుండి మార్చి 16వ తేదీరోజు సాయంత్రం 5.00గంటల లోపు ఏ రోజైనా రాజీ కుదుర్చుకునేలా ప్రీ-లోక్ అదాలత్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1204 పెండింగ్ కేసులను పరిష్కరించుటకు సిద్ధముగా ఉన్నామని తెలియజేశారు. వీటిలో ఇప్పటివరకు 1204 కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ లోక్ అదాలత్, ప్రీ-లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ, సందేహాలకైననూ, ఏదేని న్యాయసహాయం కొరకు న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా తెలియజేశారు. ఇట్టి కేసులను పరిష్కరించడానికి వరంగల్ జిల్లాలో-8 బెంచీలను, హనుమకొండ జిల్లాలో-9 బెంచీలను, నర్సంపేట మండల కోర్టులో-1 పరకాల మండల కోర్టులో-1 బెంచీలను ఏర్పాటు చేశామని తెలిపారు.



టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి గోపాల్‌ను

పరామర్శించిన టి డబ్ల్యూజేఎఫ్ బృందం

నవతెలంగాణ-ధర్మసాగర్

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి పోలుమారి గోపాల్ ను టీడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు గౌడ్ బృంద సభ్యులు శనివారం మండల కేంద్రంలో ఆయనను పరామర్శించి మాట్లాడారు. రాష్ట్రంలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కుటుంబ సభ్యులు ఇటీవల కాలంలో అనేక ఇబ్బందులకుగురవుతూ అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా అనేక కష్టనష్టాలను భరిస్తూ ఒడుదోడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్న ప్రతి ఒక్కరికి సంఘం అనునిత్యం తోడు ఉంటుందన్నారు. ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదాలకు ఆకస్మిక మరణాలకు గురైన వారికి వారి కుటుంబాలకు చేదోడువాదోడుగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని గుర్తు చేశారు.ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులందరికీ ప్రతి కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన సూర్య పత్రికలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ జర్నలిస్టు జిల్లా కార్యదర్శి పోలుమారి గోపాల్ గుండె సంబంధిత వ్యాధితో ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకొని అతనికి ధైర్యం చెప్పారు, ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమదేవరపల్లి సీనియర్ పాత్రికేయులు ఐలయ్య, జిల్లా అధ్యక్షులు , కార్యవర్గ సభ్యులు సీనియర్ జర్నలిస్టు ఇసంపల్లి రమేష్, దామెర వెంకటేష్, గజ్జెల్లా సుమన్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలి

నవతెలంగాణ-దామెర



శనివారము దామెర మండలంలోని ముస్తాలపల్లి తక్కలపాడు లో జరుగుతున్న చెరువు మట్టి తీయడం పనులను ఏపీవో శారద పరిశీలించారు. అనంతరం మాట్లా డుతూ వేసవి ఎండలు ఎక్కువ అవుతున్న ందువలన జాబ్ కార్డు కలిగిన వారు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఉపాధి హామీ పనులను చేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లో బాలిక దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట మండల పరిధిలోని ఐసిడిఎస్ సోమిడి సెక్టార్లో గల బాపూజీ నగర్ నందు అంగన్వాడి కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు, అనంతరం బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాలిక దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కవిత, రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు..

పీజీ పరీక్షలను పరిశీలించిన రిజిస్ట్రార్ మల్లారెడ్డి

నవతెలంగాణ-సుబేదారి



కాకతీయ విశ్వవిద్యాలయం పరిధి లోని ప్రభుత్వ ప్రైవేటు యూనివర్సిటీ కళాశాలలో చదువుతున్న 2023- 24 విద్య సంవత్సరానికి గాను పోస్ట్ గ్రాడ్యుయేషన్(పీజీ) మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం నుండి ప్రారంభమైన పరీక్షలను ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సెంటర్లో కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ మల్లారెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ నరసింహ చారి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వుల్ల రమేష్, డాక్టర్ రాజు పరీక్షలు నిర్వాహనను పరిశీలించారు.

సీఐ రవిరాజాను కలిసిన వయో వృద్ధుల సంఘం

నవతెలంగాణ- పరకాల.



పరకాల నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన రవిరాజాను శనివారం వయో వృద్ధుల సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వయోవద్ధుల సంఘం అధ్యక్షులు రేపాల నరసింహ రాములు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వద్ధులు సమస్యలపై తమ దష్టికి తీసుకొస్తే మొదటి ప్రాధాన్యత కల్పించాలని ,పోలీస్ స్టేషన్లో వద్ధుల మిత్ర కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు.అనంతరం సిఐ రవిరాజా ను శాలువాతో వయోవద్ధుల సంఘం నాయకులు ప్రభాకర్ రెడ్డి ,సుధాకర్ ,సమ్మయ్య రామన్న, కైలాసం ,రాఘవరెడ్డి ,తదితరులు సన్మానించారు .

మహిళతోనే మనుగడ సాధ్యం

ఎంపీపీ మార్క సుమలత

నవతెలంగాణ-ఆత్మకూర్

మహిళతోనే మనుగడ సాధ్యమని ఎంపీపీ మార్క సుమలత అన్నారు. శనివారం స్థానిక ఎంపిడివో కార్యాలయం లో ఐసిడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఐసిడీఎస్ సీడీపీవో భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన ఎంపీపీమార్క సుమలత ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు సమాజం అభివద్ధి పథంలో పయనిస్తూ ఉన్నది అంటే ప్రతి అభివద్ధి వెనుక మహిళ ఉన్నదని, బండికి రెండు చక్రాలు ఎలాగో సమాజ గమనానికి మహిళ అలా ప్రధానమని అన్నారు.ఆర్థిక,సామాజిక, రాజకీయ, సాధికారత, సాధించినప్పటికీ మానసికంగా మహిళలు వెనుకబడి ఉన్నారని, ఇలాంటి అవరోధాలు దాటుకుని మహిళలు ముందుకు రావాలన్నారు. ఎంపిడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం స్త్రీలు



విద్యాపరంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదిగి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన అంగన్వాడి టీచర్లను సన్మానించారు. కార్యక్రమంలో సిడిపిఓ పి భాగ్యలక్ష్మి సూపర్వైజర్ పద్మావతి,నషిమా డీసీపిఓ సంతోష్ కుమార్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ లావణ్య ఔట్ రీచ్ వర్కర్ పి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మధుమేహం ఉన్నవారు ఆహార అలవాట్లపై అవగాహన కలిగి ఉండాలి

డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మధుమేహ వ్యాధి ఉన్న వారు తినే ఆహార విషయం మధుమేహ సంభందిత విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, దాని కొరకు ప్రతి నెల మొదటి ఆదివారం రోజు కేర్ డయాబెటిస్ సెంటర్ లో డయాబెటిస్ ఎగ్జిబిషన్ అండ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డాక్టర్.సాయిని వెంకటేశ్వర్లు తెలిపారు. మధుమేహం వ్యాధి ఉన్నవారు వారికి ఆహారపు అలవాట్ల పై అవగాహనా అనేది చికిత్స లో భాగమని తెలిపారు.మధుమేహం పై అవగాహనా కలిపించాలి అనే ఉద్దేశంతో ఈ ఎక్సిబిషన్ ఏర్పాటు చేసినట్టు



తెలిపారు. ఈ ఎక్సిబిషన్ లో పాల్గొనే ప్రజలకి డయాబెటిస్ సంబంధిత పరీక్షల పై 20 శాతం డిస్కౌంట్ తో పాటు ఉచితంగా కిడ్నీ పరీక్షలు, షుగర్ పరీక్షలు

జర్నలిస్ట్ ముసుగులో అంగన్వాడీ టీచర్లకు బెదిరింపులు

సీడీపీవో భాగ్యలక్ష్మి

నవతెలంగాణ -ఆత్మకూరు

ఓ పత్రిక విలేఖరి జర్నలిస్టు ముసుగులో మహిళ అంగన్వాడీ టీచర్లను బెదిరింపులకు వేధింపులకు గురి చేస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ భాగ్యలక్ష్మి తెలిపారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో అంగన్వాడి టీచర్ల తో పాటు సూపర్వైజర్ల సమక్షంలో ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గుడెప్పాడ్ ఒక సెంటర్లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్ పో రెడ్డి సునీత ని ఫోన్లో మానసిక వేధింపులకు గురి చేస్తూ మీపై పేపర్లో కథనాలు రాస్తా మంటూ బెదిరిస్తూ వాళ్ళ ఇంట్లో స్విచ్చులు పెడుతున్నాడని ఆమె ఆరోపించారు. దీనిపై ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వడమే కాకుండా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని ఆమె తెలిపారు. గత కొంతకాలంగా సునీత భర్త అనారోగ్యంతో ఇంట్లో ఉంటే రిపోర్టర్ ముసుగులో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడగడంతో పాటు మీ గురించి ఒక మనిషిని పెట్టి ఎప్పటికప్పుడు ఎటు వెళ్తుంది ఏం చేస్తున్నది ఆరాతీస్తున్నామని బెదిరింపులకు పాల్పడుతున్నాడని సునీత ఈ సందర్భంగా విలేకరులకు తెలియజేశారు. సిడిపిఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆత్మకూరులోనీ 5వ అంగ న్వాడి సెంటర్లో పక్కదారి పడు తున్న పౌష్టికాహారం అంటూ పేపర్ లో కథనాలు రాస్తానని అంగన్వాడి టీచర్లను బెదిరిం పులకు



పాల్పడు తున్నాడని తెలిపారు. దీంట్లో ఏమాత్రం వాస్తవం లేదని ఉన్నత అధికారులమైన మేము ఎప్పటికప్పుడు సెంటర్లను తనిఖీ చేస్తున్నామని ఆమె వివరించారు. జర్నలిస్టు ముసుగులో మహిళ టీచర్లను వేధిస్తే ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని లేనిపక్షంలో అంగన్వాడి అన్ని సెంటర్ల ఆయాలు, టీచర్లు రిపోర్టర్ ఆఫీసు ముట్టడిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ పద్మావతి, అక్కంపేట క్లస్టర్ సూపర్వైజర్ నజీమా బేగం, అంగన్వాడి టీచర్లు సునీత, కరుణ, దేవమ్మ శ్రీవిద్య, రమా ,సరళ పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల దబ్బుగుంటపల్లిలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈవోగా జశ్వంత్, ఎంఈఓగా సాయికుమార్, ప్రధానోపాధ్యాయులుగా శ్రీవాణి, ఉపాధ్యాయులుగా యశ్వంత్ రెడ్డి, పార్థు కుమార్, దుర్గాప్రసాద్, రాజు, ఇత్విక, శ్రావణిలు వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నం మాట్లాడుతూ విద్యార్థుల్లో భయాన్ని తొలగించి వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకే స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించామన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గొట్టె కనకయ్య, రఘుమూర్తి, ప్రవీణ్, పద్మ పాల్గొన్నారు.

బీసీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం హనుమకొండ ఆధ్వర్యంలో గ్రూప్ 1,2,3,4 ఫౌండేషన్ కోర్సులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎంపీవి ప్రసాద్, జనగామ జిల్లా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ జిల్లాకు చెందిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయము ఐదు లక్షల లోపు ఉండాలని, అభ్యర్థుల యొక్క ఎంపిక విధానం రిజర్వేషన్ డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందన్నారు. అలాగే అమల్లో ఉన్న నిబంధన ప్రకారం స్టడీ మెటీరియల్ అందజేయనున్నట్లు ఆయన వివరించారు. ఆసక్తి అర్హత ఉన్న అభ్యర్థులు ఈనెల 8 నుండి 20 వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 0870-2571192 నంబర్లో సంప్రదించాలని కోరారు.

ఇంటర్ పరీక్షలకు 3060 మంది హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా 18 పరీక్ష కేంద్రాల్లో శనివారం జరిగిన ఇంటర్మీడియట్ జనరల్ విభాగంలో పరీక్షలకు 3126 మంది విద్యార్థుల హాజరు కావాల్సి ఉండగా 3060 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, 66 మంది గైరాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బైరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్ విభాగంలో 1061 మంది హాజరు కావాల్సి ఉండగా 1017 మంది హాజరై 44 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. శనివారం బైరు శ్రీనివాస్ నర్మెట్ట గవర్నమెంట్ కాలేజీ, ముస్లిం మైనారిటీ జనగాం కళాశాలలో సందర్శించారు. డిఈసి సభ్యులు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ జాఫర్‌గడ్, పాలకుర్తిలో సందర్శించినట్లు పేర్కొన్నారు.

జీరో కరెంట్ బిల్ రాని వాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు

నవతెలంగాణ-కొడకండ్ల

గృహ జ్యోతి పథకం ద్వారా అమలయ్యే జీరో కరెంట్ బిల్లు అమలు కాని లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయంలో లేదా గ్రామ పంచాయతీ మున్సిపాలిటీ కార్యాలయంలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఏడి బాలగంగాధర్ తిలక్, ఏఈ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని దరఖాస్తు చేసుకునే ముందు ఆధార్ కార్డ్, కరెంట్ బిల్లు రసీదు, రేషన్ కార్డ్, ఫోన్ నెంబర్‌తో పాటు గృహ జ్యోతి పథకంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు ఫామ్ రసీదును సమర్పించాలని తెలిపారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ముక్తార్ అలీ

నవతెలంగాణ-జఫర్‌గడ్



స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ టీపీసీసీ ప్రధానకార్యదర్శి సింగపురం ఇందిరా ఆదేశాల మేరకు జాఫర్‌గడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా (మండల కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్)గా మహమ్మద్ ముక్తార్ అలీ నియమించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను హరులైన ప్రతిఒక్కరికి అందే విధంగా కృషిచేస్తానని నా పై నమ్మకంతో నాకు ఈ పదవి అప్పగించిన ఇందిరా, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



నూతన ఆర్డీవో డీఎస్ వెంకన్నకు సన్మానం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో డిస్ వెంకన్నను శనివారం పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చిలుపూర్ మండలాధ్యక్షులు భూక్య రమేష్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ రాజు, బీఆర్ఎస్ అనుబంధ విద్యార్థి విభాగం బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి నాయక్, లంబాడీ ఐక్య వేదిక జిల్లా ఇంచార్జి భూక్య శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి భూక్య రవీందర్ నాయక్, భూక్య రాజు, తేజావత్ సుమన్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు...

నవతెలంగాణ-పాలకుర్తి



జనగామ జిల్లా నూతన కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన షేక్ రిజ్వాన్ భాషను శనివారం జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస రావు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పాలకుర్తి మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్‌ను కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మృతుని కుటుంబానికి మాజీ సర్పంచ్ శనివారం ఆర్థిక సాయం అందించారు. మేడారం జాతరలో గ్రామానికి చెందిన చింతల కొమురయ్య గుండె పోటుతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

మృతుని కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని రామన్న గూడెం గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు కున్సోత్ బుజ్జి రాములు తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, మండలాధ్యక్షుడు సిందే రామోజీ రాము, టిఆర్ఎస్ నాయకులు మధు, ఆసిఫ్, సతీష్, రాజిరెడ్డి, వెంకటేశ్వర రావు, గునుగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ప్రజా సేవలో పరితపించే గొప్ప నాయకుడు రాజన్నని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు అన్నారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిత్యం ప్రజల శ్రేయస్సే ముఖ్యంగా పనిచేసిన నాయకుడని వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీలు గన్ను నరసింహులు వెంకటస్వామి, గుర్రం రాజు, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, మండలాధ్యక్షులు రమేష్ నాయక్, కనకం గణేష్, మాతంగి దేవయ్య, బొల్లు లక్ష్మి, శ్రీనివాస్, గుర్రం శంకర్, శ్రీనివాస్, ఆకారపు అశోక్, కొలిపాక వేణు, పాషా, తదితరులు పాల్గొన్నారు.



సేవాలాల్ బోధనలు భావితరాలకు అందించాలి

- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



సేవాలాల్ బోధనలు భావితరాలకు అందించినప్పుడే సేవాలాల్‌కు నిజమైన నివాళి జరుగుతుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతోత్సవాలను పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో గల సేవాలాల్ మందిరం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల సందర్భంగా గిరిజన పూజారులు రమేష్ మహారాజ్, మంగ్య నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోగ్ బండారో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలతో కలిసి రామచంద్రు నాయక్, యశస్విని రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ గిరిజనులు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని కోరారు. రాష్ట్రంలో 50 లక్షల మంది మైదాన ప్రాంత గిరిజనులు, 8 లక్షల మంది అటవీ ప్రాంత గిరిజనులు ఉన్నారని తెలిపారు. గిరిజనులు వ్యాపారం చేసుకుని జీవనం గడిపే వారిని తెలిపారు. పోరాటాల్లో సైతం గిరిజనులు వెనుకాడ లేదన్నారు. ప్రకృతిని ఆరాధించడంలో సేవాలాల్ మహారాజ్ ముందున్నాడని అన్నారు. తొలి దశ, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆత్మ బలిదానాలు చేసుకున్నది గిరిజనులేనని తెలిపారు. గిరిజనుల పోరాటపటిమ మరువలేనిదని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడింది గిరిజనులేనన్నారు. సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని కోరారు. గత 50 ఏళ్ల నుండి నేటి వరకు గిరిజనులు అభివృద్ధి చెందారంటే కాంగ్రెస్ పుణ్యమేనని తెలిపారు. 50 ఏళ్లుగా పాలకుర్తి నియోజక వర్గంలో గిరిజనులను రాజకీయంగా,ఆర్థికంగాఎదగనివ్వలేదని, అణచివేతకు, అవమానాలకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నమ్మకానికి మారుపేరు గిరిజనులేనని తెలిపారు. పదేళ్లుగా కేసీఆర్ గిరిజనులను మోసం చేశాడని, యువత నడ్డి విరిచాడని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గిరిజనుల పక్షపాతిగా వ్యవహరిస్తున్నాడని, గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు సేవాలాల్ జయంతి రోజున సెలవు దినాన్ని ప్రకటించాడని తెలిపారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో రెట్టింపు మెజారిటీతో ఎంపీని గెలిపించాలని ఆకాంక్షించారు. గిరిజనులు మతాలు మారొద్దని, సంస్కృతి సాంప్రదాయాలతో పాటు చరిత్ర కాపాడుకోవాలన్నారు.

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ గిరిజనలు విశ్వాస పాత్రులని, గిరిజన ప్రజలను చైతన్య పరచడంలో సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశాడని తెలిపారు. గోల్కొండలో బంజారా ద్వారం ఉండడం సేవాలాల్ పోరాట స్ఫూర్తికి నిదర్శనం అన్నారు. గిరిజనుల ప్రేమానురాగాలు మరువలేనివని, వారి ఆప్యాయతకు అభిమానానికి కృతజ్ఞతలని తెలిపారు. గిరిజనుల రుణం తీర్చుకుంటానని తెలిపారు. గిరిజనులను కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసిందని, సేవాలాల్ ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసి, సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను ఆలయంలో జరుపుకోవాలని తెలిపారు. ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. రాబోవు పార్లమెంటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని స్థానంలో నిలిపేందుకు ఉత్సాహంతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. అంతకు ముందు రాజీవ్ చౌరస్తా నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. గిరిజన వేషధారణ దుస్తులతో ఉన్న గిరిజన మహిళలతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్‌లు డాన్సులు చేసి ప్రేక్షకులను అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కన్న అనిల్ కుమార్, ఉత్సా కమిటీ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, పిసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యానారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ సెక్రెటరీ బొబ్బల రమణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, డాక్టర్ నరేందర్ పవార్, ఉత్సా కమిటీ బాధ్యులు లావుడియా భాస్కర్ నాయక్, ధారావత్ సురేష్ నాయక్, విద్యుత్ శాఖ డీఈ మాలోతు హుస్సేన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బైరు భార్గవ్, లకావత్ రవి, హరిలాల్, ధరావత్ వెంకట్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అద్దె బస్సు డ్రైవర్స్, క్లీనర్స్ సమ్మె

- బస్సుల బంద్‌ను జయప్రదం చేయండి
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ



తమ సమస్యల పరిష్కారం కోసం నేటి నుండి అద్దె బస్సు డ్రైవర్స్ క్లీనర్స్ సమ్మె నిర్వహించనున్నట్లు హైర్‌బస్ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు తెలిపారు. ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు, క్లీనర్ల సమస్య పరిష్కారం కోసం ఆయా బస్సుల యాజమాన్యాలతో గతంలో ఇచ్చిన హామీ మేరకు శనివారం స్థానిక ఏసీపీ కార్యాలయంలో చర్చలు జరిపారు. ఆర్టీసీ అద్దె బస్సు యాజమాన్యాలు కార్మికుల మధ్య వేతనాల పెంపు విషయంపై చర్చలు విఫలమయ్యాయి. అనంతరం అద్దె బస్సు డ్రైవరు క్లీనర్ల సమావేశం బొనగిరి బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొట్ల శ్రీనివాస్, రాపర్తి రాజు హాజరై మాట్లాడుతూ అధికారుల సమీక్షంలో చర్చలు జరిపిన అనంతరమే తమ సమస్య పరిష్కారం కాకపోవడంతో అనివార్యంగా అద్దె బస్సు డ్రైవర్లు క్లీనర్ల సమ్మెలోకి వెళ్తున్నట్లు రాపర్తి రాజు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు అధికారులు సహకరించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా 300-360 కిలో మీటర్ల వరకు నెలకు రూ. 22,500, 360-440 కిలోమీటర్ల వరకురూ. 24,500 వేతనం చెల్లించాలన్నారు. క్లీనర్‌కు ఒక బస్సుకు రూ. 5500 ఇవ్వాలన్నారు. సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతీ సంవత్సరం బోనస్ ఇవ్వాలన్నారు.డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె చేపట్టనున్నట్లు ఈ సమ్మె విజయవంతనికి డ్రైవర్లు క్లీనర్లు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైర్ బస్ డ్రైవర్స్ క్లీనర్స్ యూనియన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి మడికంటి రాజు, కోశాధికారి దామెర వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బాల్నే రమేష్, జొన్న వెంకటరెడ్డి, చేవెళ్లి కొమరయ్య, ప్రచార కార్యదర్శి వడ్లకొండ సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చెవుల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ బోడరాజు, సహాయ కార్యదర్శులు దాసరపు భాస్కర్, కన్నెబోయిన బాలరాజు, కమిటీ సభ్యులు అనిల్ కుమార్, రామ్ దయాకర్, నరసింహులు, ఆంజనేయులు, నాగరాజు, మేకల సతీష్, సాయికుమార్, యాట కుమార్, వెంకటేష్, యాదగిరి పాల్గొన్నారు.



మహిళలకు గృహ జ్యోతి వరం లాంటిది

- ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్,
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం మహిళలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా శనివారం పాలకుర్తిలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల వరకు కరెంటు వినియోగించుకున్న కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించడమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. అణగారిన వర్గాలకు గృహ జ్యోతి పథకం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. గృహ అవసరాలకు నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ అందించడమే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ స్టేషన్‌ఘన్పూర్ డిఈ మాలోతు హుస్సేన్ నాయక్, ఏఈ ఆవిరినేని రణధీర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు బైరు భార్గవ్, గాదెపాక భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు





నవతెలంగాణ-జనగామ కలెక్టర్

జిల్లా కలెక్టరేట్లోని ప్రధాన సమావేశం మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత దుదిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అదన కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అయన చిత్రపటానికి పూలమళలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వినోద్ కుమార్, సివిల్ సప్లై అధికారుల రోజా రాణి మాట్లాడుతూ ఆయన చేసిన ప్రజాసంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు సుజల స్రవంతి ప్రాజెక్టు అనే పేరుపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిన, ఆర్డీవో కొమురయ్య, కలెక్టర్ పరిపాలనాధికా రవీందర్, జిల్లా అధికారి వినోద్ కుమార్, జిఎం ఇండస్ట్రీస్ రమేష్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, విక్రమ్ డిఎస్ఓ రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

జనగామ : మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు గొప్పవ్యక్తి అని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున అన్నారు. శ్రీపాదరావు జయంతి సందర్భంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు హరిచంద్ర ప్రసాద్, కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



పాలకుర్తి : ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా మందిని నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేసిన స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు సేవలు మరువ లేనివని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. శ్రీపాదరావు 87వ జయంతిని పురస్కరించుకొని శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డితో కలిసి విప్ రామచంద్రనాయక్ పాలకుర్తి మండల కేంద్రంలో గల మిషన్ భగీరథ కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాదరావు ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేసే రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ నాయకులు గిరగాని కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాటోత్ నెహ్రు నాయక్, లాకావత్ లక్ష్మీనారాయణ నాయక్, ఎర్రబెల్లి రాఘవరావు, జలగం కుమార్, మండల నాయకులు గాదపాక భాస్కర్, పెనుగొండ రమేష్, ఆదినారాయణ, పాలకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కమ్మ నాన్నగౌడ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్ సబ్సీడీ సిలండర్ల అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు మహాత్మచారి ఆధ్వర్యంలో గ్యాస్‌సబ్సిడీ పొందిన లబ్దిదారులకు మండల కాంగ్రెస్ నాయకులు శనివారం గ్యాస్ సిలిండర్ అందజేశారు. ఈ సందర్భంగా ఐశ్వర్య గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ పులిగిల్ల పూర్ణ చందర్ పాల్గొని గ్యాస్ సబ్సిడీ వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదల ఆర్థిక భారాన్ని తగ్గించడం లక్ష్యంగా ఉచిత బస్సు సౌకర్యం ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ఇంటి కరెంటు బిల్లు గ్యాస్ సిలిండర్ రూ.500కే అందజేయడం లాంటి పథకాలు ప్రవేశపెట్టి ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ బాలకిషన్, ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, దాచేపల్లి నర్సింగరావు, లక్కర్స్ వెంకన్న, గంధముల కిష్టయ్య, కర్రె నరేష్, గోలి బుచ్చిరాజు, దాచేపల్లి రాజయ్య, ఎద్దు హరీష్, లక్కిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సందెల రాములు, అట్ల నర్సిరెడ్డి, సిహెచ్ సుధాకర్, రాగిరూ సత్తయ్య గంగరబోయిన మహేందర్, గుంటుపల్లి హరినాథ్, ఎల్లారెడ్డి, మల్లయ్య, బాబు, యాదగిరి, బాలమ్మని, అందే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజయ్యను కాంగ్రెస్‌లో చేర్చుకుంటే వ్యతిరేక పోరాటం చేస్తాం

- కాంగ్రెస్ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను దయచేసి పార్టీలోకి తీసుకోవద్దని, చేర్చుకుంటే వ్యతిరేకంగా యువజన కాం గ్రెస్ పోరాటం చేస్తుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు బస్వగాని అనిల్ గౌడ్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర నాయకత్వంలో ఎంతో స్వేచ్ఛా ఉందని, రాజయ్య పార్టీలోకి వేస్తే మహిళలకు ఇబ్బంది కలిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. నియోజక వర్గానికి సంబంధం లేని కొందరు పిసిసి నాయకులమని చెప్పుకుంటూ రాజయ్య కాంగ్రెస్‌లోకి వేస్తే లాభం వస్తుందని చెబుతున్నారని, వారికి నియోజకవర్గ పరిస్థితులు ఏం తెలుసునని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పదేండ్లు అధికారంలో లేకున్నా జెండా భుజాన మోసి, అధికారంలోకి వచ్చాక వస్తానంటే ఊరుకోబోమని హెచ్చరించారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేసి తమ ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి విన్నవిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలోమండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, సిహెచ్ సంపత్, పృథ్వి, రడపాక డానియల్,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, గుర్రం స్వరాజ్, ఎండీ రషీద్, రాజేష్, ప్రత్యూష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన పాఠశాల విద్యార్థినీలను ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు పరామర్శించారు. శనివారం అస్వస్థతకు గల కారణాలను విద్యార్థులను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ గురుకులం విద్యార్థులు అస్వస్థతకు గురై 2 రోజులు అవుతున్న విషయం పై అధికారులకు తెలియజేయడంలో లోపం ఉందన్నారు. విద్యార్థులకు సరైన వాటర్ అందకపోవడం వలనే విద్యార్థులు అస్వస్థతకు గురి అయ్యారని విద్యార్థులు తెలిపినట్లు, పాఠశాలకు మినరల్ వాటర్ అందిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండ్ల రాకేష్, ఏర్పుల వెంకటేష్, వినయ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి సహకరించండి

- డిప్యూటీ తహసీల్దార్ రాజు

నవతెలంగాణ-మరిపెడ



గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థల సేకరణకు ప్రజలు సహకరించాలని మరిపెడ డిప్యూటీ తాహసీల్దార్, అజ్మీర తండా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి రాజు అన్నారు. శనివారం అజ్మీర తండాలో ఏర్పాటు చేసిన గ్రామసభకు రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అజ్మీర తండా గ్రామపంచాయతీ నిర్మాణానికి నిధులు మంజూరు కాగా స్థలం లేక గత కొద్ది రోజులుగా గ్రామస్తుల మధ్య గందరగోళ వాతావరణం నెలకొందన్నారు. అందరూ ఏక అభిప్రాయంతో గ్రామ అభివృద్ధికి ముందుకు రావాలని గ్రామస్తులకు రాజు సూచించారు. దీంతో పాత అంగన్వాడి సెంటర్ దగ్గర గ్రామపంచాయతీ భవనం నిర్మించాలని తండా ప్రజలంతా సమిష్టి నిర్ణయానికి రావడంతో సమస్య సద్దుమణిగింది.



చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని అమ్మపురం గ్రామంలో హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శనివారం చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు ఏదో ఒక విధంగా సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంతోష్, ఎంపీటీసీ ముద్దం విక్రం రెడ్డి, సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,కాందాడి అచ్చిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొమ్మనపల్లిలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయిపెళ్లి యాకయ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల అంతర్గత నైపుణ్యాలను వెలికి తీయడానికి, సృజనాత్మకతను పెంపొందించడానికి ఉపయోగపడతాయన్నారు. ప్రధానోపాధ్యాయులుగా గుగులోతు స్వప్న, గుగులోతు కిరణ్, మండల విద్యాధికారిగా గుగులోతు మమత, ఉపాధ్యాయులుగా స్వాతి, కావ్య, వర్షిత, అరవింద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చాట్ల దామోదర్, గ్రామ పెద్దలు పాడ్య రమేష్, గుగులోతు గమ్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పోరేషన్ పెండింగ్ రుణాలు విడుదల చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



2018నుండి పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పోరేషన్ రుణాలు కొత్త ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర జనరల్ మేనేజర్ ఆనంద్‌కు లబ్ధిదారులు శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, ఎమ్మార్పీఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ్ర ఎల్లయ్యలు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ 2018-19, 2020-21 లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు విడుదల చేయాలన్నారు.గత మూడు సంవత్సరాల నుండి రుణం మంజూరి అయినప్పటికీ సబ్సిడీ నిధులు విడుదల కాకపోవడంతో నిరుద్యోగులుగా కూలి పనులు చేసుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఈ ప్రభుత్వం నిధులు విడుదల చేసి ఆదుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో కోపల రాజశేఖర్, బండ్ల శాంతి కిరణ్, చిలుక మనోజ్, దేవి, ఉపేందర్, నిరుడు బాలరాజు, ఎడెల్లి రంజిత్, కోపిల్ల చంటి, బాష్పంగు సుగుణమ్మ, మునపర్ల పుల్లయ్య, పట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు వాటర్ కూలర్ వితరణ

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 2000-01 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు శనివారం 50 వేల విలువ గల వాటర్ కూలర్ అందజేశారు. ఇటీవల పూర్వ విద్యార్థుల బృందం పాఠశాల ఆవరణలో కలుసుకొని పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ ఆత్మీయ సమూహ సమ్మేళనం సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్రా చారి, వెంకన్న, పాఠశాల పూర్వ విద్యార్థులు రవీందర్ నాయక్, కమలుద్దీన్, స్వరూప, రైసా, వెంకటేశ్వర్లు, సతీష్, లక్ష్మి, వీరన్న, ఉమ, ఐల్లయ్య, అనిల్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలు అమలు చేయకపోతే కేసీఆర్‌కు పట్టిన గతే పడుతుంది

- మాజీ మంత్రి ఈటెల రాజేందర్

నవతెలంగాణ-తొర్రూరు

బీజేపీ విజయ సంకల్ప యాత్ర శుక్రవారం రాత్రి తొర్రూరు పట్టణానికి చేరుకుంది. ఈ సంధ్బంగా తొర్రూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక శక్తిస్థల్‌లో భారీ బహిరంగసభ ఏర్పాటు చేశారు. ఈ సభలో మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మోసపూరిత వాగ్దానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, హామీల అమలు చేయకపోతే కేసిఆర్‌కు ఏగతి పట్టిందో అదే దుర్గతి రేవంత్ రెడ్డికి పడుతుందని తెలిపారు. బిజేపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ప్రకాశ్ రెడ్డి, మానుకోట, జనగామ జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వర్ రావు, అరుట్ల ధశమంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంచందర్ రావు, కేవీఎల్ఎన్ రెడ్డి, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ధర్మారపు వెంకన్న,కొలుపుల శంకర్,రంగు రాములు, మహేందర్, కోటేశ్వర్, దుబ్బ రాజశేఖర్, అలిసేరి రవిబాబు,రచ్చ కుమార్, సాయిని ఝాన్సీ, సోమన్న, సురేష్, రవి, ఉపేంధర్, సుధాకర్, సంపత్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



కాలనీ సమస్యలు పరిష్కరించాలి : సీపీఎం

నవతెలంగాణ-మహబూబాబాద్



పట్టణంలోని సున్ననారాయణనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ సూర్నపు సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సున్ననారాయణనగర్ కాలనీలో సీపీఎం బృందం పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ డిఈ ఉపేందర్‌కి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని వివరించారు. కెనాల్ కాలువలో మురుగునీరుతో దోమలు వ్యాప్తి చెంది విషజ్వరాలు వస్తున్నాయని వెంటనే ఆ నీటిని తొలగించాలని కోరారు. అదేవిధంగా మిషన్ భగీరథ పైపులైన్ సగభాగమే వేశారు. మిగతాది పెండింగ్‌లో ఉందని వెంటనే పూర్తి చేయాలని కోరారు. త్వరలోనే కాలనీలోని సమస్యలు పరిష్కరిస్తామని డిఈ ఉపేందర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సమ్మెట రాజమౌళి, పంజాల ఉపేంద్ర, జంగా కళావతి, కుడకంటి అనిత, అనుష, రహీం, సైదులు, కాలనీ వాసులుపాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ నగదు బదిలీ ద్వారా చేయాలి





- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

నవతెలంగాణ-తొర్రూరు

ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా రెండో విడత గొర్రెల పంపిణీని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తొర్రూరు మండల కేంద్రంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి జీఎంపీఎస్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెల పంపిణీని నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్పందించి మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బసనబోయిన వినోద్, మహేష్, రాజేష్, సర్వి నాగరాజు, బొమ్మనబోయిన కొమరయ్య, బొల్లం నరేష్, నూకల మణి, చిన్నాల మణిదీప్ తది తరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : రెండో విడత గొర్రెల పంపిణీ వెంటనే ప్రారంభించాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం పట్టణ నాయకులు కోడి మురళి యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్‌కు జీఎంపీఎస్‌ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గొర్రెలు పంపిణీ చేస్తామని ప్రభుత్వం చెప్తే గొల్ల కురుమల అందరూ డీడీలు కట్టడం జరిగింది. ఈ లోపు ఎన్నికల కోడ్ రావడం వల్ల గొర్రెలు పంపిణీ చేయకుండా వారు చేతులు దులుపుకున్నారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 80 వేల మంది ఒక్కోఒక్కరు 43750 చొప్పున గొర్రెల కోసం డీడీలు తీయడం జరిగింది. డీడీలు తీసి సంవత్సరం గడుస్తున్నప్పటికీ కూడా ఇప్పటివరకు గొర్రెలను పంపిణీ చేయలేకపోవడం వల్ల గొల్ల కురుమల ఆందోళన చెందుతున్నారన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని మెనీ ఫెస్టోలో ఉందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా గొర్రెలను పంపిణీ చేసి గొల్ల కురుమలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సొసైటీ ఉపాధ్యక్షులు కొంపెల్లి వీరన్న, మానక శ్రీను, పంతంగి మహేష్, కోడి శ్రీను, బత్తుల అంజయ్య, రేఖ రామన్న, గుండ్ల రామచంద్రు, చిత్తారి చిన్న లింగయ్య, గాదుదల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికలకు నోడల్ అధికారులు సంసిద్ధం కావాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు నోడల్ అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రానున్న పార్లమెంట్ ఎన్నికల విధులపై సంబంధిత జిల్లా నోడల్ అధికారులకు అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులపై భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను విడుదల చేసిందని నోడల్ అధికారులకు పంపడం జరిగిందన్నారు. పోలింగ్ విధులకు కావలసిన సిబ్బంది వివరాలతో నివేదిక రూపొందించాలన్నారు. ఎన్నికల శిక్షణా తరగతులు నిర్వహించేందుకు జిల్లాలో 12 మంది మాస్టర్ ట్రైనర్లు ఉన్నారని మహబూబాబాద్ నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ, డోర్నకల్ నియోజకవర్గానికి సంబంధించి మరిపెడలోని మోడల్ స్కూల్లో ఎన్నికల శిక్షణ తరగతుల ఏర్పాటుకు చర్యలు తీసు కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల అభ్యర్థులకు మోడల్ అధికారులుగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారితో పాటు ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి విధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జెడ్పీ సీఈవో రమాదేవి, డిఆర్డిఓ పురుషోత్తం, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికలు విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలపై ఉక్కు పాదం మోపుతున్న కేంద్రం

- ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కార్మికులు సాధించుకున్న చట్టాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ అనుబంధ ట్రాన్స్పోర్ట్ హమాలీ యూనియన్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ కార్మిక హక్కులను, చట్టాలను అనేక పోరాటాల ద్వారా సాధించడం జరిగిందని ఆ చట్టాలను సంస్కరణ పేరుతో పాలకవర్గాలు కాలగర్భంలో కలపాలని చూస్తున్నాయని విమర్శించారు. కార్పొరేట్, పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి, కార్మిక చట్టాలను మార్పు చేసి కార్మికుల శ్రమను కేంద్ర ప్రభుత్వం దోపిడీ చేస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేయకుండా పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల సహాయ కార్యదర్శి దాసరి లింగస్వామి, నల్గొండ వెంకన్న, మౌలానా, చంద్రయ్య, రమేష్, వెంకన్న, ఉప్పలయ్య, హుస్సేన్, రవి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకుడు

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండలంలోని చిన్న నాగారం గ్రామానికి చెందిన నిడిగంటి సునీల్ రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడు. ఇటీవల వెల్లడించిన గురుకుల పాఠశాల ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. టీజీటీ భౌతిక శాస్త్రం విభాగంలో స్టేట్ 25వ ర్యాంకు, జనరల్ సైన్స్ విభాగంలో 50 ర్యాంకును సాధించి ఎంపికయ్యాడు. సునీల్‌కు పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

బీఎస్పీ మండల ఉపాధ్యక్షులుగా అనిల్

నవతెలంగాణ-మరిపెడ



బీఎస్పీ చిన్నగూడూరు మండల ఉపాధ్యక్షులుగా గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన మల్లెపాక అనిల్‌ను నియమించినట్లు బీఎస్పీ చిన్నగూడూరు మండలాధ్యక్షులు దెంకెల నవీన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన మండల ఉపాధ్యక్షులు మల్లెపాక అనిల్ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన బీఎస్పీ మండల, అసెంబ్లీ, జిల్లా నాయకులకు మండల నిర్మాణ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని ఎంపీపీఎస్ కల్వల పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కల్వల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు సరేందర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. ఎంఈఓగా శేకిడి వరుణ్ తేజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా అరిపెల్లి ఉషశ్రీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం చిలుక నాగయ్య, రౌతు లక్ష్మీనారాయణ, గట్ల గోవర్ధన్, ఒంటెల సుమలత, చాపర్తి స్వరూప, పారుపల్లి ఉమేశ్వర్, సాంబరాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

- సీఐ సర్వయ్య

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 16న నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య కోరారు. కేసముద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ లోక్అదాలత్‌లో మహబూబాబాద్ రూరల్ సర్కిల్ పరిధిలోని కేసముద్రం, మహబూబాబాద్ రూరల్, కురవి మండలాలకు చెందిన పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన వారు ఇరువర్గాలు రాజీ పడే అవకాశం ఉందని తెలిపారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎస్సై ఎం.వంశీధర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మహాశివరాత్రి కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

మహాశివరాత్రి మహోత్సవ వేడుకల కరపత్రాన్ని సనాతన శివాలయ శాశ్వత కమిటీ చైర్మన్ ఏపూరి రవీందర్‌రెడ్డి, కమిటీ సభ్యులు శివాలయంలో శనివారం ఆవిష్కరించారు 6, 7, 8 తేదీల్లో మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ సభ్యులు బీరం శ్రీపాల్ రెడ్డి,పేసరి శివ, గాదె సాగర్, సోమ శేఖర్, బాషబోయిన ఐలయ్య, బాషిపాక నవీన్ కుమార్, మండల మల్లేష్, చంటి స్వామి, కందికొండ శ్రీనివాసు, ఊడుగుల మురళి, వల్లెపు నాగరాజు, వోగ్గుల విజయ్, బండారి యుగెందర్, బోల్లికొండ రాజు, కొండ శివ, మందుల ప్రవీణ్, భక్తులు, గూడూరు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని జున్నూరు శ్రీకాంత్ తండ్రి తిన్నరు వెంకన్న అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని గూడూరు వికలాంగుల హక్కుల పోరాట మండల నాయకులు జిల్లా కార్యదర్శి రుద్రా తిరుపతిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



పల్స్ పోలియో అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమున, హెచ్ఈఓ లోక్య నాయక్, పిహెచ్ఎన్ కోమల, వైద్య సిబ్బంది సర్దార్ బాబు, కృష్ణ, లావణ్య, సమ్మక్క పాల్గొన్నారు.



చికిత్స పొందుతున్న మహిళకు ఎమ్మెల్యే కనకయ్య భరోసా

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని తహసిల్దార్ బజార్‌కు చెందిన షేక్ షాహిదా బేగం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య బాధితురాలికి భరోసాగా నిలిచారు. ప్రమాదవశాత్తు గాయపడిన మహిళ నిరుపేద కుటుంబానికి చెంది చికిత్స నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, యూత్ నాయకులు షేక్ యాకుబ్ పాషా, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గ ప్రసాద్ ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే కనకయ్య 2 లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసిని వైద్యఖర్చుల కోసం మంజూరు చేయించారు. మంజూరు అయిన ఎల్ఓసి పత్రాన్ని శనివారం నిమ్స్ ఆసుపత్రిలో యూత్ నాయకులు షేక్ యాకుబ్ పాషా, బోడ శ్రీకాంత్ బాధితురాలు కుటుంబ సభ్యులకు అందించారు. స్థానిక నాయకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం....

మండల కేంద్రంలోని తహసిల్దార్ బజార్‌కు చెందిన 1994-95 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి హుస్సేన్ భార్య షాహిదాబేగం హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా పేద కుటుంబానికి చెందిన స్నేహితుడుకి తోటి పూర్వ విద్యార్థులు 31,400 వేల రూపాయల నగదును వైద్య ఖర్చుల నిమిత్తం శనివారం నిమ్స్ ఆసుపత్రిలో స్నేహితుడు హుస్సేన్‌కు అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులను పలువురు అభినందించారు. హాస్పిటల్ కు వెళ్ళి ఆర్థిక సహాయం అందజేసిన వారిలో ఆటో రామారావు, తోడేటి శ్రీను, విశ్వేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

- ఒకరి మృతి, ఒకరికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-గూడూరు



మృతి చెందిన వ్యక్తి (ఫైల్ ఫోటో)

మండలంలోని మర్రి మిట్ట గ్రామ సమీపంలో నేషనల్ హైవే 365 రోడ్డుపై శనివారం రాత్రి జరిగిన ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు మహబూబాబాద్ నుండి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేటకు చెందిన కొమ్ము రంజిత్ మహబూబాబాద్ ఆర్టీసీ పెట్రోల్ బంకులో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గూడూరు మండలం సీతానాగారం కోమలవంచ గ్రామానికి చెందిన మైదం రాజు మహబూబాబాద్‌లో బట్టల షాపు నిర్వహిస్తున్నారు. ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనంపై కోమలవంచకు వెళుతున్న క్రమంలో కారు ద్విచక్ర వాహనానికి వెనక నుండి ఢీ కొట్టడంతో రంజిత్ అక్కడికక్కడే మృతి చెందాడు. రాజు తీవ్ర గాయాలయ్యాయి. ఢీకొట్టిన కారు కిలోమీటర్ మేరకు వెళ్లి ఆగిపోయింది. కారు ముందు బాగామంతా నుజ్జు నుజ్జయింది. స్థానికులు గాయాలైన రాజును గూడురు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం | మార్చి 03, 2024 | www.navatelangana.com

సీసీపీఎల్ అధ్యక్షుడిగా చింతల మహేందర్



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ (సీసీపీఎల్) అధ్యక్షుడిగా చింతల మహేందర్, ప్రధానకార్యదర్శిగా పిట్టల అనీల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ..ప్రతి ఏటా మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆవరణలో నిర్వహించే జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను త్వరలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో నిర్వహించే క్రికెట్ పోటీలను క్రీడాబి .మానులు, క్రీడాకారులు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యవర్గ సభ్యులుగా మాటూరి లవన్ బాబు, నేపాలి రాకేష్, వెలుపుల రాజ్ కుమార్, గుండ వెంకటేష్, గాజర్ల అఖిల్, కట్కూరి రాజేందర్, బైరం శివ, నేపాలి రాజేష్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చదువుల తల్లిని వరించిన మూడు ఉద్యోగాలు



నవతెలంగాణ-రేగొండ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన సామల సునీతను ఒకేసారి మూడు ఉద్యోగాలు వరించాయి. ఆమె తండ్రి చిన్నతనంలోనే మృతి చెందినప్పటికీ కష్టపడి చదివింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయగా ఉన్నత విద్యను అభ్యసించిన ఆమె మూడు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుని పరీక్షలు రాసింది. ఈ క్రమంలో జూనియర్ లెక్చరర్స్ కామర్స్, పీజీటీ, సోషల్, టీజీటీ సోషల్ ఉద్యోగాలకు ఎంపికైంది. నాన్న చిన్నతనంలోనే చనిపోయినప్పటికీ ఆమె పట్టుదలతో కఠోర దీక్షతో ఉన్నత చదువులు చదివి తండ్రి పేరు ప్రఖ్యాతులు నిలబెట్టిందని ఆమెను గ్రామ, మండల ప్రజలు అభినందిస్తున్నారు.

టీకా తప్పనిసరి

లేకపోతే ప్రమాదమే....
నేడు జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో...
ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు...
సద్వినియోగం చేసుకోవాలి...
డీఎంహెచ్ఓ డాక్టర్ సిహెచ్ మధుసూదన్

నవతెలంగాణ-భూపాలపల్లి

అప్పుడే పుట్టిన పాప నుంచి ఐదేళ్ల లోపు పిల్లల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నాయి. పోలియో అనే వ్యాధి చిన్న పిల్లల్లో రావడం, ఆ వ్యాధి వల్ల చిన్న పిల్లలు తరుచూ జ్వరాలు, రావడం అది మెదుడుకు పాకి ఇబ్బందికరంగా మారడం వంటివి జరుగుతుంది. 0-5ఏండ్లలోపు పిల్లలకు టీకా తప్పనిసరి వేయించాల్సిందే... పోలియో చుక్కలు వేయించే బాధ్యతగా చిన్నారుల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాల్సిందే... లేకపోతే ప్రమాదమే అని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు. పోలియో వ్యాధి రావడానికి ప్రధాన కారణం కలుషిత ఆహారం, కలుషితమైన నీరు తాగడం వల్ల కూడా వస్తుంది. ఈ వ్యాధి నివారణకు టీకా తప్పా మరొకటి లేదని వైద్యులు అంటున్నారు.



అధికారులకు శిక్షణ...

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 34728మందికి పంపిణీ పల్స్ పోలియో చుక్కలు వేసేలా ప్రణాళికలు రూపొందించారు. పల్స్ పోలియో విజయవంతానికి సంబంధించి ఇప్పటికే డీఎంహెచ్‌వో సీహెచ్ మధుసూదన్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, మెడికల్ ఆఫీసర్లు ఇతర అధికారులు శిక్షణ ఇచ్చారు.మూడు దశల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు పరిధిలో ఉండే చిన్నారులకు మూడు దశల్లో పోలియో చుక్కలు వేయాలన్నారు.

ఏర్పాట్లు పూర్తి...

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాలలో పల్స్ పోలియో కార్యక్రమానికి జిల్లా అధికారులు చురుగ్గా ఏర్పాటు చేశారు.ఈ మేరకు శరవేగంగా కసరత్తు చేశారు.వైద్యశాఖ అధికారులు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పోలియో వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచారు. జిల్లాలోని అన్ని మండలాల్లో బస్టాండులు, , ప్రధాన కూడళ్ళు, తదితర ప్రాంతాల్లో పోలియో చుక్కలు వేయనున్నారు. ఒకవేళ ఎవరైనా తమ చిన్నారికి నేడు చుక్కలు వేయించుకోకుంటే తరువాత రెండు రోజులు ఆశా,ఏ ఎన్ ఎం లు ఆ ఇళ్లకే వెళ్లి వేసేలా ఏర్పాట్లు చేశారు. మార్చి 3న జిల్లా వ్యాప్తంగా పోలియో చుక్కల పంపిణీ ప్రారంభించనున్నారు. మార్చి 4 ,5 తేదీల్లో ఆరోగ్య శాఖ సిబ్బంది, ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారు. తల్లితండ్రులు బాధ్యతగా చిన్నారులకు చుక్కల మందు వేయించాలని అవగాహన కల్పించారు. 100% లక్ష్యం పూర్తయ్యేలా అధికారులు సమిష్టిగా పనిచేయాలని డిఎంహెచ్ ఓ సూచించారు.

జిల్లాలో 34728 మంది ఐదేళ్ల లోపు పిల్లలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 12 మండలాలు భూపాలపల్లి, గణపురం, రేగొండ, గోరి కొత్తపల్లి, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, కాటారం, మహాముత్తారం, మల్హర్ రావు, మహదేవపూర్, పలిమెల మండలాలలో 34728 మంది ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్నారు ,14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 296 పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేశారు.14 మొబైల్ టీమ్స్ ,14 బస్టాండ్ కూడలి లో పాయింట్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ మేరకు కార్యాచరణ సిద్ధం చేశారు.



పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ సిహెచ్ మధుసూదన్ (జిల్లా వైద్యాధికారి)

నేడు జిల్లా వ్యాప్తంగా జరిగే పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. పల్స్‌పోలియో కార్యక్రమాన్ని అనుబంధ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలి. జిల్లాలో 34,728 మంది 0-5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించడం జరిగింది. మార్చి 3, 4, 5 తేదీలలో వీరందరికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది.

సమాజం నుంచి పోలియోను పారదోలాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి
డాక్టర్ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

సమాజం నుంచి పోలియోను పారదోలాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మార్చి 3 న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసి, సమాజం నుండి పోలియోను పారద్రోలాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య కోరారు.ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేండ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం వల్ల దేశంలో పోలియో కేసులు లేకుండా చేయవచ్చన్నారు.

జిల్లాలో ఐదేండ్ల లోపు వయసు కలిగిన పిల్లలు 22891 మంది పిల్లలు ఉన్నారని, వీరందరికీ 312 పోలియో సెంటర్ల ద్వారా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. 10 ట్రాన్సిట్ పాయింట్స్ పని చేస్తుంటాయని బస్టాండ్లలో 24 గంటలు పోలియో చుక్కలు అందుబాటులో ఉంటాయని, అలాగే 15 మొబైల్ టీం ల ద్వారా ఐదు సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. మార్చి 3 మొదటి రోజు పోలియో బూత్ ద్వారా పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, ఐదు సంవత్సరాలలోపు గల వయసు గల పిల్లలను పోలియో బూతులకు తరలించాలని, ఇది మన అందరి బాధ్యత అని వారికి పోలియో చుక్కలు పడేవిధంగా సహకరించాలని కోరారు. రెండవ రోజు మరియు మూడవ రోజు ఇంటింటికి వైద్య సిబ్బంది సందర్శిస్తూ ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.





జిల్లాలో నూటికి నూరు శాతం పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దీనికి లైన్ డిపార్ట్మెంట్ ఐసిడిఎస్, ఎలక్ట్రిసిటీ, పంచాయతీరాజ్, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు అందరూ సహకరించాలని డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య విజ్ఞప్తి చేశారు.



పల్స్ పోలియో కార్యక్రమంపై శిక్షణ

పల్స్ పోలియో విజయవంతానికి వైద్యాధికారులు సిబ్బంది ఆశా వర్కర్లు హై రిస్క్ ప్రాంతాలపై ప్రత్యేకంగా దష్టి సారించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లెం అప్పయ్య కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారులందరికి పర్యవేక్షణ సిబ్బంది అందరికీ మూడు మార్చ్ 2004 న నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య శనివారం శిక్షణ ఇచ్చారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమానికి జిల్లాలో నీ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పోలియో వ్యాక్సిన్ సరఫరా జరిగిందని, ఐఇసి మెటీరియల్ అన్ని కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు, స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారిచే ప్రారంభించాలని తెలిపారు.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలకు సంబంధించిన వారు, గ్రామాలలోని యూత్ సేవా సంఘాల వారు పాల్గొని అందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరారు.



ఎంజేపీ అర్హత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

నేడు జిల్లాలో జరిగే ఎం జె పి అర్హత పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్, అర్హత పరీక్ష కన్వీనర్ ఏ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...జిల్లాలో మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో 6,7,8 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 1070 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరు అవుతారని తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర పీజీ డిగ్రీ కాలేజీ, శ్రీ చైతన్య మహిళా పి.జి డిగ్రీ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తేజస్విని గాంధీ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగే పరీక్ష ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ఎటువంటి కాపీయింగ్ పాల్పడకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు చేసి పోలీసు, మెడికల్ సిబ్బంది సహకారాన్ని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పరీక్షల కార్యదర్శి వంటేరు చంద్రశేఖర్ ప్రభుత్వ పరీక్షల సహాయకులు కుసుమ కష్ణమోహన్ సీనియర్ అసిస్టెంట్ ఎండి గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి రమేష్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి అధికారులు కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదని ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్ హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల విషయంలో కార్మిక సంఘాలతో చేసుకున్న అగ్రిమెంట్లను భూపాలపల్లి ఏరియా సింగరేణి అధికారులు తుంగలో తొకుతున్నారని ఆరోపించారు. జేబీసీసీఐ అగ్రిమెంట్కు అనుగుణంగా ఓ కార్మికుని పదవ తరగతి సర్టిఫికెట్ ఆధారంగా పుట్టిన తేదీని సవరించాలని సూచించారు. 2012 నుంచి యాజమాన్యంతో పోరాడుతున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి సమస్యలున్న సింగరేణి కార్మికులు లక్షలు వెచ్చించి కోర్టులను ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపారు. ఓసీ-2లో పని చేస్తున్న ఓ కార్మికుని విషయాన్ని కార్పోరేట్ అధికారుల దష్టికి తీసుకెళ్లగా ఏజ్ అసిస్మెంట్ కమిటీ ద్వార రిపోర్టు పంపాలని జీఎం(పర్సనల్, ఐఅండ్ఆర్) 2023లో ఆదేశాలు ఇచ్చినప్పటికీ అతవి సమస్యస్యను పరిష్కరించలేదని ఆరోపించారు. డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ప్రారంభం అయినప్పటి నుంచి భూపాలపల్లి ఏరియాలో విపరీతమైన అవినీతి పెరిగిందని ఆరోపించారు. అక్రమాలకు ఏరియా జీఎం కార్యాలయం కేంద్ర బింధువుగా మారిందని ఆరోపించారు. ఈ అవినీతి అక్రమాలపై సీఅండ్ ఎండి బలరాం నాయక్ చొరవ చూపి ఎంక్వైరీ చేసి ఉక్కుపాదం మోపాలని కోరారు. లేనట్లయితే ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.



ప్రజాభిమానాన్ని చూరగొన్న నేత శ్రీపాదరావు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజాభిమానాన్ని చూరగొన్న మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ముఖ్య అతిథిగా హాజరై దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన ఆయన ప్రముఖ రాజకీయ నాయకునిగా ఎదిగి పేదల సేవకుడిగా పేరు సంపాదించుకున్నారని ఆయన సేవలను కొనియాడారు. రాజకీయ పరంగానే కాకుండా సామాజిక సేవలో ముందు వరుసలో ఉండటం హర్షనీయమన్నారు. శ్రీపాదరావు మంథని ప్రాంతంలో అనేక విద్యాలయాలు, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యను అందించారని చెప్పారు. యువత శ్రీపాదరావు చూపిన మార్గాన్ని అనుసరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ఏ ఓ మహేష్ బాబు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



6న ములుగు జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్

కక్షిదారుల కేసుల పరిష్కారానికి నాలుగు బెంచీల ఏర్పాటు
321 మంది కక్షిదారులకు నోటీసులు జారీ
జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ లలితా శివజ్యోతి

నవతెలంగాణ-ములుగు

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, మన ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఈనెల 16 న శనివారం రోజు జాతీయ లోక్ అదాలత్ ను ములుగు జిల్లా కోర్టులో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి పీపీపీ లలితా శివజ్యోతి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి టి మాధవి తెలిపారు. శనివారం జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్సూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ-ఛాలన్ కేసులు, ప్రీ- లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలిపారు. లోక్ అదాలత్ ను విజయవంతం చేసేందుకు పోలీసు, ఆయా శాఖల అధికారులతో అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.



సెక్స్ వర్కర్లుగా తయారవ్వకుండా తగిన ఉపాధి కల్పించాలి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్
మెరుగు రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సెక్స్ వర్కర్లుగా తయారవకుండా తగిన ఉపాధి కల్పించాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్ అన్నారు. శనివారం అంత ర్జాతీయ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవంను పురస్క రించుకొని జిల్లా కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డిఎల్ఎస్ఏ హాలులో సెక్స్ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవం జరుపుకోవడం మంచిదే కానీ ఆ వత్తిలోకి రాకుండా ఉండాలంటే వారి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరిచే చర్యలు చేపట్టాలని సూచించారు. సమాజానికి వ్యతిరేకం అయినటువంటి సెక్స్ వత్తిని ఎవరు కూడా చేయడానికి సాహసం చేయరని అన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడం కారణంగా ఈ వత్తిలోకి అడుగు పెడుతున్నారని ఆయన తెలిపారు. సెక్స్ వర్కర్ల ఆర్థిక పరిస్థితులను మెరుగు పరిచే విధంగా చర్యలు చేపట్టినప్పుడే తమ వత్తిని వారు వదిలేస్తారని అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ సెక్స్ వర్కర్లు తమ ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం మారి స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో సెక్స్ వర్కర్లకు న్యూట్రీషియన్ కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ప్రియాంక, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ ఉమా దేవి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ క్లస్టర్ మేనేజర్ జ్యోతి, స్వచ్ఛంధ సేవ సంస్థ ప్రతినిధి గోపగాని సదానందం పాల్గొన్నారు.





క్రీడలతో ఉల్లాసం, ఉత్సాహం : ఏఎస్పీ

నవ తెలంగాణ ఏటూరు నాగారం ఐటీడీఏ

క్రీడలతో మానోవికాసం, ఉల్లాసం, దేహదారుడ్యం కలుగుతుందని ఏఎస్పీ సంకీర్త్ అన్నారు. శనివారం సీఆర్‌పీఎఫ్ 39/డీ బెటాలియన్ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడల్లో మండలంలోని రామన్నగూడెం, రొయ్యూర్, చింతలమోరి, రాయబంధం, ఎస్ఎస్ స్పోర్ట్స్, కస్తూర్బాగాంధీ జట్లు పాల్గొన్నాయి. ఇందులో రొయ్యూర్ గ్రామానికి చెందిన వాలీబాట్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్న అన్ని జట్లకు బెటాలియన్ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్లు, నెట్‌లను అందజేశారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ క్రీడలతో స్నేహ భావం పెరుగుతుందని, ఓటమి గెలుపుకు నాంది అన్నారు. గ్రామాల్లో ఉన్న యువత క్రీడలు, చదువుపై దష్టి పెట్టాలన్నారు. గ్రామాభివద్ధి మహిళలు, యువకులు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వశాలి హెూబ్లె, సీఐ రాజు, ఎస్సై గుర్రం కష్ణప్రసాద్, సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటాలి

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్
కబడ్డీ క్రీడాకారుల టీషర్ట్స్ అందజేత

నవతెలంగాణ- ములుగు

క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి, రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటాలని మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు.ఈ నెల 2 నుండి 4 వరకు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ లో జరిగే 70వ రాష్ట్ర స్థాయి సీనియర్స్ కబడ్డీ పోటీలలో పాల్గొనే ములుగు జిల్లా క్రీడాకారుల టీషర్ట్స్ శనివారం హన్మకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఇంచార్జి డివైఎస్ఓ తుల రవితో కలిసి తస్లీమా ఆవిష్కరించారు. తదుపరి క్రీడాకారులను ఉద్దేశించి తస్లీమా మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్పూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించాలని, పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని తస్లీమా అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డివైఎస్ఓ తుల రవి, మంగపేట ఎంపీడీవో సుదర్శన్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ జనార్ధన్, బాక్సింగ్ కోచ్ మామిడిపెల్లి రమేష్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

టోల్ ప్లాజాపై నుండి పడి ఒకరి మృతి

ములుగు : ప్రమాదవశాత్తు టోల్ ప్లాజాపైనుండి పడి ఒకరు మతి చెందిన సంఘటన శనివారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే. ఇంచర్ల గ్రామానికి చెందిన సంగ కళ్యాణ్ వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో గల టోల్ ప్లాజాలో మూడేండ్లుగా టికెట్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధుల్లో భాగంగా శుక్రవారం సైతం కళ్యాణ్ టోల్ ప్లాజాకి వచ్చాడు. ఈ క్రమంలో రాత్రి సంగ కళ్యాణ్ టోల్ ప్లాజా పైనుంచి కాలుజారి కింద పడ్డాడు. దీంతో బలమైన గాయాలు కాగా తోటి ఉద్యోగులు అతన్ని ములుగు హాస్పిటల్‌కి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు హన్మకొండకు తరలించే క్రమంలో మార్గం మధ్యలో కళ్యాణ్ మృతి చెందారు. కళ్యాణ్ తండ్రి సంగు ఓదేలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెంకటాపూర్ ఎస్ ఐ చల్ల రాజు తెలిపారు.

సదరం క్యాంప్ షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని జిడబ్ల్యూఎంసీ, మున్సిపాలిటీ పరిధిలోని దివ్యాంగుల అందరూ తమకు నిర్దే శించిన సదరన్ క్యాంప్ మార్చి 2024 నెలకు సంబంధించి జరుగు సదరం క్యాంపు షెడ్యూల్ ను అధికారులు విడుదల చేసారు. మార్చ్ 5,7,12, 13,14,18,19 తేదీలలో వరంగల్ మున్సిపాలిటీ పరిధిలో దివ్యాంగులకు మార్చ్ 16 19,21 తేదీల్లో నర్సంపేట డివిజన్ సంబంధించి దివ్యాంగులకు నర్సంపేట గవర్నమెంట్ హాస్పిటల్ సదరం క్యాంప్ నిర్వహించబడును మార్చి 26న వర్ధన్నపేట్ డివిజన్ కు సంబంధించిన దివ్యాంగుల కు వర్ధన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్ సదరం క్యాంపు నిర్వహించబడుననీ, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పై తేదీల్లో ఎంజీఎం హాస్పిటల్ లో ప్రాంతీ య నేత్ర వైద్యశాల, నర్సంపేట గవర్న మెంట్ హాస్పిటల్, వర్ధన్నపేట గవర్నమెంట్ హాస్పి టల్ లలో సదరం క్యాంపులు నిర్వహించబడును. పైన తెలిపిన వికలాంగత్వ రకాలకు చెందిన దివ్యాం గులు తప్పనిసరిగా దగ్గరలో గల మీసేవ కేంద్రంలో అందుకు సంబంధించిన రుసుము చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలని, మీ సేవలో 4 మార్చి 2024 మధ్యాహ్నం 3 గంటలకు నుండి వరంగల్ జిల్లా సదరం స్లాట్ అందుబాటులో ఉండునని, మీ సేవలో స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగుల అంద రూ వారిని నిర్దేశించిన తేదీల్లో తప్పకుండా విక లాంగత్వా రిపోర్టులను,డాక్టర్ రిపోర్ట్, ఎక్రే రిపోర్ట్,మూగ,చెవిటి వారు అయితే వారికి సంబంధిం చిన బైరా టేస్ట్, రిపోర్ట్, ఆధార్ కార్డ్, పాస్ ఫోటో, సదరం క్యాంపు నాకు తప్పకుం డా హాజరు కావా లని కోరారు. సదరం సర్టిఫికెట్ కొరకు అర్హత లేని వారు మోకాళ్ళ నొప్పులు,ఒళ్ళు నొప్పులు, గలవారు వద్ధాప్యంలో ఉన్నవారు కాళ్లు చేతులు విరిగిన తర్వాత రాడ్స్ వేయించుకున్న వారు అనర్హులు.గుండె సంబంధిత కిడ్నీ వ్యాధి గ్రస్తులు లివర్ సమస్యలు, క్యాన్సర్, బోధకాలు, రొమ్ము, బ్లడ్ క్యాన్సర్ ఇతర దీర్ఘకాలక సమస్యల తో ఉన్నవారు అనర్హులు ట్రీట్మెంట్లో ఉండి వికలాం గత్వం ఒకే సంవత్సరం కాల పరిమితి పూర్తి కాని వారు అనర్హులు కావున అర్హత కలిగిన వినతి దారులు మాత్రమే దరఖాస్తు చేసుకోగలరని కోరడమైనది. మానసిక వికలాంగుల స్లాట్ బుక్ చేసుకున్న వారు తప్పనిసరిగా వారి తల్లిని గాని, భార్యను గాని తీసుకొని క్యాంపు రోజున హాజరు కావలెనని జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి కౌసల్యాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలి

రాష్ట్రంలో నాలుగు పార్లమెంటు స్థానాల్లో ఎంసీపీఐ(యు) పోటీ

ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

నవతెలంగాణ గీసుగొండ

భారత రాజ్యాంగాన్ని మనువాద రాజ్యాంగంగా బీజేపీ మారుస్తుందని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించకపోతే ప్రజాస్వామ్యానికి వ్యక్తి స్వేచ్ఛకు ప్రమాదం వాటిల్లుతుందని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య రాష్ట్ర కమిటీ సమావేశాలు గీసుకొండ మండలంలోని గంగదేవిపల్లెలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గాదగొని రవి మాట్లాడుత జరగబోయే పార్లమెంటు ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థకు నియంతత్వ మనువాద పాలనకు మధ్యన జరుగుతున్నాయని, ఈ ఎన్నికల్లో మనువాద కార్పొరేట్ అనుకూల బీజేపీ మోడీ పాలనను తుదముట్టించేలా ఎన్నికల్లో ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఈ క్రమంలో ఎంసీపీఐ(యు) తెలంగాణ రాష్ట్రంలో బీఎల్ఎఫ్ తో కలిసి పోటీ చేస్తుందని వరంగల్ మహబూబాబాద్ నల్గొండ చేవెళ్ల పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను నిలబడతామని అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న మలిదశ రైతాంగ ఉద్యమాన్ని బలోపేతం చేసే విధంగా గ్రామాల్లో రైతులను చైతన్య పరచాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే విధంగా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. గత ప్రభుత్వ అవి నీతిని బూచిగా చూయించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తే ప్రజా గ్రహానికి గురికాక తప్పదని హెచ్చ రించారు. ఈ కార్య క్రమంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి,కేంద్ర కమిటీ సభ్యులు వనం సుధా కర్, కుంభం సుకన్య,గోనె కుమారస్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దా రపు రమేష్, రాష్ట్ర కార్యద ర్శివర్గ సభ్యులు ఎన్ రెడ్డి హంసారెడ్డి, మంద రవి తుకారాం నాయక్,రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబు రావు, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి,కర్ర రాజిరెడ్డి, నాగేల్లి కొమురయ్య,కంచ వెంకన్న, నీల రవీందర్, మైదం శెట్టి రమేష్,జబ్బర్ నాయక్, తాండ్ర కళావతి, పల్లె మురళి, గాదె మల్లేష్ పాల్గొన్నారు.

దూర విద్య ప్రవేశాలకు 28వరకు గుడువు

దూరవిద్య కోర్డినెటర్ శ్రీకాంత్

నవతెలంగాణ-గీసుగొండ

కాకతీయ విశ్వావిద్యాలయం ద్వారా 2023-2024లో దూర విద్య లో డిగ్రీ,పిజి లలో ప్రవేశాలకు చివరి తేదీ మార్చి 28 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు అని ఎస్. ఎస్ డిగ్రీ కళాశాల దూరవిద్య కేంద్రం కో ఆర్డినేటర్ కొక్కొండ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ (అండర్ గ్రాడ్యుయేట్) ప్రోగ్రాం లో బి ఎ, బి కామ్, బి బి ఎ, బి యస్సి, బి యల్ ఐ సి అలా గే పి జి (పోస్ట్ గ్రాడ్యుయేట్) ప్రోగ్రాం లో ఎం ఎ, ఎం కామ్, ఎం ఎచ్ ఆర్ ఎం, ఎం ఎస్ డబ్ల్యూ, బి ఎలు ఐ సి యస్, ఎం యస్సి (సైకాలజీ, మాథ్స్, ఎన్విరాంమెంటల్ సైన్స్, బోటనీ, జూలజీ ఫిజిక్స్, కెమిస్ట్రీ) ఒక సంవత్సరములో డిప్లమా కోర్స్ ప్రోగ్రాం - బిజినెస్ మానేజ్మెంట్, రిటైల్ మార్కెటింగ్, టాలి, కంప్యూటర్ అప్లికేషన్స్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్, గైడెన్స్, కౌన్సిలింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్ కమ్యూనికేషన్ స్కిల్స్, యోగ, డిసస్టర్ మానేజ్మెంట్, అలాగే 6 నెలలలో పూర్తి చేసే సర్టిఫికెట్ ఇన్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్. అలాగే 3 నెలలలో పూర్తి చేసే ఓరియంటేషన్ ప్రోగ్రాంలు-డిప్లొమా ఇన్ మిమిక్రీ, ఒకల్ మ్యూజిక్, ఇన్స్ట్రుమెంటేషన్ మ్యూజిక్, సాఫ్ట్ స్కిల్స్, మీడియా ఫోటో గ్రఫీ కోర్స్ లలో ప్రవేశలకు దరఖాస్తు చేసుకోవచ్చు.అని శ్రీకాంత్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9963591463 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని నందనాయక్ తండాకు చెందిన బాధావత్ కమలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్రెడ్డి బాధిత కుటుంబానికి అల్లం మర్రేడ్డి చేతుల మీదుగా ఐదు రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమ గాని సౌజన్య,జిల్లా నాయకులు చాడ కోమురారెడ్డి,సాయిలి ప్రభాకర్,మండల నాయకులు కూసం రమేష్,మాదాసి రాంబాబు,నరేష్,నరసింహ పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో గీత కార్మికుడు ఆత్మహత్య

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని అప్పలరావుపేట చెందిన రైతు,గీత కార్మికుడు ఆర్థిక ఇబ్బందులతో శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పలరావుపేటకు చెందిన గీత కార్మికుడు మందపురి బిక్షపతి (48) ఇదేళ్ల క్రితం ఇల్లు నిర్మాణంకు అప్పులు, తన కూతురి వివాహం చేసిన అప్పులు తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై మహేందర్ చెప్పారు. ఆర్థిక ఇబ్బందులన్నీ మనసులో పెట్టుకొని జీవితంపై విరక్తి చెంది చనిపోయాడన్నారు. మతుని భార్య మందపురి సునీత ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు ఎస్సై చెప్పారు. మతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు .

శ్రీపాదరావు 87వ జయంతి

నవతెలంగాణ-ములుగు

కలెక్టరేట్ కార్యాలయంలో మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 87వ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ మహేందర్ జీ తో పాటు వివిధ శాఖల అధికారులు, హాజరై, శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ శ్రీపాదరావు కాటారం మండలం ధన్వాడ సర్పంచ్ నుంచి అంచలంచెలుగా ఎదిగి ప్రజల గుండెల్లో నిలిచారని పేర్కొన్నారు. పలుమార్లు ఎమ్మెల్యేగా పనిచేసి మంథని నియోజకవర్గ అభివద్ధికి ఎంతగానో కషి చేశారని తెలిపారు. స్పీకర్ గా అత్యుత్తమంగా విధులు నిర్వర్తించి, ఆ పదవికే వన్నెతెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, సూపర్ఇండెంట్ రాజ్ ప్రకాష్, కలెక్టరేట్, ఆర్డిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల త్యాగాలకు గుర్తింపే మహిళా దినోత్సవం

నవతెలంగాణ ఏటూరు నాగారం ఐటీడీఏ

మహిళలు వారి త్యాగాలకు గుర్తింపుగా జరుపుకునేదే మహిళ దినోత్సవం అని ఐసీడీఎస్ సూపర్వైజర్ అఫ్రిన్ తెలిపారు .ఈనెల 8న నిర్వహించబడ ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని మానసపల్లి 2 లో నాలుగు అంగన్వాడి కేంద్రాల పరిధిలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈనెల ఒకటి నుండి 8 వరకు కార్యక్రమాలను జరుపుకోవాల్సి ఉండగా రెండో రోజులో భాగంగా జరుపుకునే ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ హాజరై మాట్లాడుతూ స్త్రీ లేకపోతే సష్టి లేదని సమాజానికి మనుగడ లేదని తెలిపారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సరోజ, భవాని, వసంత, లలిత కుమారి లతోపాటు అంగన్వాడి కేంద్రాల లబ్ధిదారులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీపాదరావు సేవలను ప్రభుత్వం గుర్తించడం హర్షనీయం

జయంతి నిర్వహణకు కషి చేసిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు

మంథని ప్రాంతంలో రైతులకు సాగునీరు అందించేందుకు కృషి

రూ.125 కోట్లతో శివారం బ్రిడ్జి నిర్మాణం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి



నవతెలంగాణ-మల్హర్రావు

పేద ప్రజల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కషి చేసిన స్వర్గీయ శ్రీపాదరావు సేవలను ప్రభుత్వం గుర్తించి, ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు అన్నారు. శనివారం శ్రీపాదరావు జయంతి సందర్భంగా మంత్రి శ్రీధర్బాబు మంథని పట్టణంలో శ్రీపాద చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాదరావు ఒకరని, వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కన్సింగ్ రాజ్ ఠాకూర్ సీఎం రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కల దష్టికి తీసుకు వెళ్లారని తెలిపారు. వారి కోరికను అంగీకరించిన ప్రభుత్వం జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. జయంతి నిర్వహణకు కషి చేసిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. తన శక్తిమేరకు మంథని ప్రాంతాన్ని అభివద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనేది శ్రీపాదరావు లక్ష్యమని, దాన్ని నెరవేర్చే దిశగా ఇక్కడ చిన్న లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, కాళేశ్వరం ప్రాజెక్టులో ఆ లిఫ్ట్ లేకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. మంథని ప్రాంత రైతుల ప్రయోజనార్థం వేగవంతంగా అవసరమైన లిఫ్ట్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారానికి కషి చేస్తామన్నారు. ఎస్సారెస్పీ నీటిని సైతం ప్రతి ఒకరాకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మా మాన్న శ్రీపాదరావు ఆలోచన మేరకు మంథని నుంచి శివారం వరకు రూ.125 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసుకున్న తరువాత మంథని పట్టణం వాణిజ్యపరంగా మరింత అభివద్ధి చెందుతుందన్నారు. అనంతరం రావుల చెరువు వద్ద ఉన్న శ్రీపాదరావు విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించి, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మంథనిలోని సామాజిక ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాతినిధులతో పాటు ఎంపీపీ చింతలపల్లి మలహల్రావు ఆధ్వర్యంలో ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేకారాధికారులు, పంచాయతీ కార్యదర్శులు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల నివాళ్లర్పించారు. అనంతరం పేదలకు, విద్యార్థులకు పండ్లు, నోట్బుక్కులు, పెన్నులు, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్యాంసుందర్, తహసీల్దార్ రవికుమార్, జెడ్పీటీసీ కోమల, వైస్ ఎంపీపీ బడితెల స్వరూప రాజయ్య, ఎంపీటీసీ సభ్యులు ఏనుగు నాగరాణి, సింగిల్విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

గణపురం : మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్లో శనివారం ఆంధ్రప్రదేశ్ విధాన సభ మాజీ సభాపతి దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు చీఫ్ ఇంజనీర్ ముస్కాల సిద్దయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సర్వీస్ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్లో "స్టేట్ ఫంక్షన్"గా సముచిత రీతిలో శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

మహాముత్తారం: దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో శ్రీపాదరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్ మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కోల్బెల్ట్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయ ఆవరణలో శనివారం మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా ఇంచార్జీ జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులు, ఉద్యోగులతో కలిసి శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రేటరి మోట పలుకుల రమేష్ , ప్రాతినిధ్య సంఘం నాయకులు జొగ బుచ్చయ్య (ఐఎన్టీయూసీ), ఎస్ జోతి ఏజీఎం, అజ్మీర తుకారాం డీజీఎం (పర్సనల్), రాజగోపాల్ సర్వేయర్ (డీజీఎం), శ్రీనివాస్ కుమార్ -ఎస్ఈ (పర్చేస్), బి.శ్యాం ప్రసాద్ డీవైపీఎం , జీఎం ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత విలువలకు, నీతి నిజాయితీలకు ప్రతిరూపంగా మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీ దుద్దిల్ల శ్రీపాదరావు నిలుస్తారని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎన్ బలరాం పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్లో శనివారం ఉదయం జరిగిన దుద్దిల్ల శ్రీపాదరావు 87 వ జన్మదినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శ్రీపాదరావు తన రాజకీయ జీవితం మొత్తం ప్రజలకు అంకితం చేసి, ప్రజాసేవకే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారని, ప్రతిపక్షాలు కూడా ఆమోదించి ప్రశంసించిన స్పీకర్ గా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్ మరియు పర్సనల్) ఎస్.వి.కే.శ్రీనివాస్, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర్ రెడ్డి, జే.ఆల్విన్ (ఈడి కోల్ మూమెంట్) , జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎం.సురేష్, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) దేవేందర్ తదితరులు పాల్గొని శ్రీపాదరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు.

టేకుమట్ల : మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీపాదరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వీరేశం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనెటి రమేష్, టౌన్ అధ్యక్షుడు క్రాంతి, మండల నాయకులు వంగ నరేష్, దాసరి కుమారస్వామి, అనిల్.అంతరగిరి రమేష్, మధుకర్, దయాకర్, అల్లం ఓదెలు, నాన్న వేణి రాజు, గోన పెల్లి సంపత్, బాలయ్య పాల్గొన్నారు.

భూపాలపల్లి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు మార్గాన్ని నేటి యువత అనుసరించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఉద్యానవన శాఖ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలు నిర్వహించారు. శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంజీవరావు మాట్లాడుతూ...ప్రజాభిమానాన్ని చూరగొన్న మహానేత దుద్దిల్ల శ్రీపాదరావు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయ భాస్కర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీదేవి లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్దుదిళ్ల శ్రీపాదరావు జయంతినికాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అధ్వర్యంలోకేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ , కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, చల్లా రేణుక, పిల్లలమర్రి శారద నారాయణ, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, నాయకులు పిప్పల రాజేందర్, మహేందర్, రంజిత్ పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని



నవతెలంగాణ-ములుగు

పదవ తరగతి పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు.2023-24 విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 18వ తేదీ నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని 21 పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపరింటెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను ఉద్దేశించి మాట్లాడుతూ మన ములుగు జిల్లా లో నిర్వహించబోతున్నటువంటి పదవ తరగతి వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం చేయడం జరుగిందని, పరీక్షలు విజయవంతం చేయడంలో ప్రధాన పాత్ర చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లదేనని గుర్తు చేశారు. పరీక్షల నిర్వహణ సమయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగానే పరీక్షా కేంద్రంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా డ్యూయల్ డెస్కు, తదితర ఫర్నిచర్ అందుబాటులో ఉన్నాయా లేదా సరి చతూసుకోవాలి.

ప్రతి పరీక్షా కేంద్రంలో ఎలక్ట్రిఫికేషన్, ఫ్యాన్లు ఉన్నాయా సరిచూసుకొని ఏదైనా అవసరం ఉన్నట్లయితే సంబంధిత మండల విద్యాశాఖ అధికారుల సహాయంతో భర్తీ చేసుకోవాలని, అప్పటికి సమస్య పరిష్కారం కానీ ఎడల జిల్లా విద్యాశాఖ అధికారి దష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం ఎసిజిఈ జయదేవ్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల నిర్వహణ సమయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరికి వారి బాధ్యతలు మరియు గైడెన్స్ కాపీ పూర్తి వివరాలు ప్రింట్ తీసి బుక్లెట్ ఇవ్వడం జరిగిందని దానిని ప్రతి ఒక్కరు చదువుకొని పరీక్షలు నిరాటంకంగా నిర్వహించుకోవడంలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు, దివాకర్, సాంబయ్య, సురేందర్, వెంకటేశ్వర్లు, 21 సెంటర్ల చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

అదనపు రెవెన్యూ కలెక్టర్కు సన్మానం



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ములుగు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సి.హెచ్. మహేందర్ జి ని శనివారం మర్యాదపూర్వకంగా కిసాన్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కో- ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవిచందర్, మత్స్యశాఖ అధ్యక్షులు కంబాల రవి, చింతనిప్పుల బిక్షపతి, ఇమ్మడి రాజు, పొడాల ఓంప్రకాష్, నూనేటి శ్యామ్, ఓరుగంటి అనిల్, అభినవ్, కుక్కల రాజు, కవ్వంపల్లి సారయ్య, రఘు, రాజు, వంశీ తదితర నాయకులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ ను కలిసిన మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

జిల్లాకు నూతనంగా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ మహేందర్ జి ని టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు పోలురాజు కార్యదర్శి మేడి చైతన్య శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలోవైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్ రమాదేవి, మహిళా విభాగం కార్యదర్శి మేఘన, అసోసియేట్ ప్రెసిడెంట్ సరిత, శ్రీవాణి, వర్షా అనుష,స్నేహ, జై సింతా,ప్రదీప్, అంగన్వాడి అధ్యక్షురాలు సునీత, రాంగోపాల్, టీఎన్జీఎస్ యూనియన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళా చైతన్యంతోనే హింసరహిత సమాజం

జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే ఓంకార్

నవతెలంగాణ-ములుగు

మహిళా చైతన్యంతోనే హింసరహిత సమాజాన్ని నిర్మించవచ్చునని జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే ఓంకార్ తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా శనివారం ములుగు మండలంలోని జాకారం గ్రామంలో మహిళలకు అవగహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఐసీడీఎస్ సూపర్వైజర్ కమరున్నిసా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ముందుంజలో వుండాలని తెలిపారు ప్రతి సంవత్సరంలాగా కాకుండా ఈ సారి వారం రోజుల పాటు ఈ వేడుకలను మహిలాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుపుతున్నాము అని తెలిపారు. తదుపరి ములుగు సఖి సెంటర్ ఐటీ అసిస్టెంట్ కిరణ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాదు, అనేక రంగాలలో మహిళలు ముందుంజలో ఉన్నారు. అని తెలిపారు. మహిళలు ఆకాశంలో సగం అదే విదంగా అవకాశంలో సద్వినియోగం చేసుకోవడంలో కూడా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బాలల సంరక్షణ అధికారి జే .ఓంకార్ మాట్లాడుతూ ఆర్థిక స్వేచ్ఛతో కూడిన అదివద్ధి మహిళలో తప్పకుండ వుండాలి అని తెలిపారు. అదే విదంగా జెండర్ ఈక్వలిటీ, మహిళా సాధికారీత, మహిళా హక్కుల గురుంచి తెలిపారు. మహిళల పాత్ర కుటుంబ అభివద్ధికే కాదు, ఉత్తమ సమాజ నిర్మాణానికి తద్వారా దేశాభివద్ధికి ఎంతో కీలకమైనదని తెలిపారు. హింస రహిత సమాజాన్ని నిర్మించాలంటే మహిళలు వారిపై జరుగుతున్న హింసను గుర్తించాలి, వారి హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, మహిళల చైతన్యం ద్వారానే హింసా రహిత సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు వారిపై జరిగే హింసను టోల్ ఫ్రీ నంబర్స్ ద్వారా ప్రభుత్వానికి తెలిపి సహాయం పొందవచ్చని తెలుపుతూ, తోలెఫ్రీ నంబర్స్ గురించి (181,14567,1098) తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,గ్రామ మహిళలు పాల్గొన్నారు.

సీఎం, సీతక్క చిత్రపటాలకు క్షీరాభిషేకం

ములుగు : తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు మెగా డీఎస్సీకొలువుల జాతర చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, పంచాయితీ రాజ్ శాఖ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) కి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో అధ్యక్షులు భానోత్ రవిచందర్ శనివారం గాంధీ పార్క్ వద్ద పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినప్పటి నుండి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ వస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోల్లపెల్లి రాజేందర్ గౌడ్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు అయుబ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ మత్స్య శాఖ అధ్యక్షుడు కంబాల రవి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నూనేటి శ్యామ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాఅధ్యక్షుడు బొడ రఘు ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్ పాల్గొన్నారు.

గృహజ్యోతిలో జీరో బిల్లులు అందజేత

నవతెలంగాణ మల్హర్రావు

మండలంలోని కొయ్యూర్ గ్రామంలో అర్హులైన పేదలకు 200 యూనిట్ల జీరో విద్యుత్ బిల్లులు ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, జెడ్పిటిసి అయిత కోమల, విద్యుత్ మండల ఏఈ సంపత్ యాదవ్ అందజేశారు. గహజ్యోతిలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అర్హులైన పేదలకు రూ.500లకే వంటగ్యాస్ పథకాల్లో అందజేసినట్టు తెలిపారు.

మొగుళ్లపల్లి : మండల కేంద్రంలో గహ జ్యోతి, మహాలక్ష్మి పథకం కింద ప్రవేశపెట్టిన రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను శనివారం ఎంపీటీసీ వనిత పున్నం చందర్రావు ప్రారంభించారు.కార్యక్రమంలో పిడిసిల్ల ఎంపీటీసీ దండ వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆకుతోట కుమారస్వామి, గుండారపు తిరుపతి, ఎలేటి నరసింహారెడ్డి, దేవునూరి నరేష్, పొలంపల్లి శంకర్ తదితరులున్నారు.

గిరిజన యువకులకు వాలీబాల్ పోటీలు

వెంకటాపురం : గిరిజనుల యువతతో పోలీసుల సంబంధాలు మెరుగు పరుచుకునేందుకు సిఆర్పిఎఫ్ ఈ/ 39 సిఆర్పిఎఫ్ బెటాలియన్ కమాండెంట్ రమాకాంత్ పాండా సూచనల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో గిరిజన యువతకు శనివారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలానికి చెందిన పలు జట్లు పాల్గొన్నారు. వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న జట్లకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన జట్లకు ట్రోఫీలను అందజేశారు. అనంతరం కమాండెంట్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ. గిరిజనుల అభివద్ధి కోసం సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గిరిజన గ్రామాల్లో త్రాగునీటి సౌకర్యం, సోలార్ బల్బులు, వైద్య శిబిరాలు, దుప్పట్ల పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐ బండారి కుమార్, ఎస్సై ఆర్ అశోక్, సీఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

మంగపేట : రక్తాన్ని దానం చేసే ప్రతి ఒక్కరూ ప్రాణ దాతలే అని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ అన్నారు. జ్వాలా స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం మండల కేంద్రంలో గల జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ సభ్యులు కేక్ కట్ చేశారు.అనంతరం జ్వాలా చారిటబుల్ కార్యాలయంలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 20 మంది దాతల నుండి రక్తాన్ని సేకరించి ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రి అందజేశారు.జ్వాలా ట్రస్ట్ పది సంవత్సరాల సేవా ప్రయాణంలో అధికారులు,పాత్రికేయులు, రాజకీయ ప్రముఖులు, దాతలు అందించిన సేవలు, సహాయం విలువ కట్టలేవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు నరేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మునిగల రాకేష్, ఉపాధ్యక్షులు కస్పా ముకుందం, కార్యదర్శి ఆత్మకూరు సతీష్, కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్, మ్యూజియం శశి పాల్గొన్నారు.